విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..
PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :27 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | ఆదివారం 21 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

### పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో

# రెండో సారి దక్కిన పురస్కారం

వరుసగా రెండో ఏడాది ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏపీ పోలీస్ శాఖ




**అమరావతి**

పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్--2026 సందర్భంగా, 2026 జూన్ 19న న్యూఢిల్లీ లోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ వివరాలు 2లో..

## 8వ పే కమిషన్ కీలక దశ పూర్తి

- ఉద్యోగుల డిమాండ్ల పరిశీలన షురూ
- వినతుల స్వీకరణ పూర్తి చేసిన 8వ వేతన సంఘం
- అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, పాత పెన్షన్ పునరుద్ధరణపై ఉద్యోగ సంఘాల డిమాండ్
- 55 లక్షల ఉద్యోగులు, 69 లక్షల పెన్షనర్లకు లబ్ధి చేకూరే అవకాశం
- దేశవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలతో కమిషన్ సంప్రదింపులు





# పీఎం కిసాన్ నిధులు విడుదల

- 23వ విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ
- దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి
- గత ప్రభుత్వం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రక్రియను అడ్డుకుందన్న మోదీ
- ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ ప్రధాని

## విధ్వంసం నుంచి

# వికాసంవైపు




- రైతులకు అండగా ఉన్నాం
- వారిని కాపాడేందుకు ఎంత ఖర్చైనా వెనుకాడబోం: చంద్రబాబు
- రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం.. మనం ప్రకృతిసేద్యం వైపు మారాలి
- సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం
- 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

రైతులకు ప్రతి విషయంలో అండగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు ఇస్తోందన్నారు. రైతు బాగుంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బాగుంటుందన్నారు. వివరాలు 2లో..



## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు

- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్
- నాగ్‌పుర్ విద్యార్థికి అబుదాబి పరీక్ష కేంద్రం కేటాయింపుపై కేంద్రంపై రాహుల్ విమర్శలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందంటూ వ్యాఖ్యలు



## ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు

- భారీ నష్టాల్లో చమురు సంస్థలు
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్‌పీజీ దిగుమతులు
- అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్‌పీజీ వాడకం

## ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి

# సర్వం సిద్ధం





- నేడు 1.07 కోట్ల మందితో యోగాసనాలు
- నేడు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, యోగా గురువు బాబా రాందేవ్
- యోగాసన కార్యక్రమాలకు చిరునామాగా మారిన ఏపీ

**అమరావతి**

రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. యోగాంధ్రతో ఆరోగ్య విప్లవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. పట్టణాలు, నగరాల నుంచి పల్లెల వరకు యోగాతో శ్వాసించనున్నారు. రేపు(ఆదివారం) రాష్ట్రంలో ఏకంగా 1.07 కోట్ల మందితో ఏకకాలంలో యోగాసన కార్యక్రమాలు జరగనున్నాయి. రేపు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, యోగా గురువు వివరాలు 2లో..

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్

- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది: మోదీ
- ఒడిశాలో రూ.47,600 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం
- కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ నిర్లక్ష్యానికి గురైందని ప్రధాని విమర్శ





## భారత్ ధర్మసత్రం కాదు

- అమిత్ షా వ్యాఖ్యలు
- చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
- ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
- ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన

## విదేశాల్లోనూ

# 'లేపాక్షి' ఏర్పాటు




- టీడీపీ పాలనలోనే చేనేతలకు స్వర్ణయుగం
- చేనేత --జౌళి శాఖ - - 2 ఏళ్లలో ఎంతో ప్రగతి
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి ఎస్.సవిత

**అమరావతి**

టీడీపీ పాలనలో చేనేతలకు స్వర్ణయుగం అని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి వివరాలను శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారు వివరాలు 2లో..

# మున్సిపల్ కార్మికుల కన్నీటి ధారను ఆపాలి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్రిసురేష్ కుమార్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయలేని ప్రభుత్వానికి విజయోత్సవాలు చేసే నైతిక హక్కు లేదు.

38 వేల మంది మున్సిపల్ కార్మికుల కన్నీటి ధారను ఆపడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దశలవారీ ఆందోళన కార్యక్రమంలో

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్రి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రాయచోటి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం ఆయన మాట్లాదారు.

"ముందు కార్మికులకు న్యాయం చేయండి" తర్వాత విజయోత్సవాలు చేసుకోండి. కార్మికుల కన్నీళ్లపై విజయోత్సవాలు అంగీకరించం."

రెండేళ్ల పాలనలో కార్మికులకు చేసింది ఏమిటి? ఇదే మా ప్రశ్న.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దసలవారీ ఆందోళన కార్యక్రమంలో




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా, ఏ ఒక్క మున్సిపల్ కార్మికుడి సమస్యను కూడా పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ"గత రెండేళ్ల కాలంలో మరణించిన లేదా రిటైర్ అయిన మున్సిపల్ కార్మికుల స్థానంలో, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద తిరిగి పనులు కల్పించకుండా ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోంది. మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అప్కాస్ వ్యవస్థను రద్దు చేసి, పారిశుధ్య పనుల పర్యవేక్షణ, నిర్వహణను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తోంది. స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సింది పోయి కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కార్మికులను బానిసలుగా మారుస్తున్నారు. డైలీ వేజ్ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రోజుకు రూ. 585 వేతనం అమలు చేయడం లేదు. స్కూల్ స్వీపర్లు, పార్క్ కూలీలు, డైలీ వేజ్ కార్మికులందరినీ తక్షణమే అప్కాస్లోకి చేర్చాలి. రెగ్యులర్ కార్మికులకు రావాల్సిన డీఏలు, సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్, గ్రాట్యుటీ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఈ సమస్యలను గాలికొదిలేసి 'సుపరిపాలన వారోత్సవాలు' జరపడం విడ్డూరంగా ఉంది. మున్సిపల్ కార్మికులపై సాగుతున్న రాజకీయ పెత్తనాన్ని తక్షణమే ఆపాలని, 1952 నుంచి 2008 వరకు అమలైన మున్సిపల్ కాలనీల విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలి" అని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని వర్రి సురేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగల శ్రీనివాసులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాస్, కేశవరావు,రవి, బాలాజి, విష్ణువర్ధన్, రాచారాయుడు , వినయ్ పాల్గొన్నారు.

# ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

బాబా రాందేవ్ పాల్గొంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాల్లో ఆరోగ్యాభిలాషులకు మాత్రమే పరిమితమైన యోగా, కూటమి ప్రభుత్వం చొరవతో ఇప్పుడు పల్లెల వరకు చేరింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర-2026 పేరుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్?లో మాత్రమే రెండు వారాలపాటు యోగాసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, సముద్రతీరాలు, ఇలా ప్రజలు చేరే ప్రతి ప్రదేశం యోగాసనాలకు వేదికగా మారాయి. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి ఈ నెల 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర- 2026 ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.




### కోటి దాటిన రిజిస్ట్రేషన్లు

అమరావతిలో రాష్ట్రస్థాయి యోగాసన కార్యక్రమం, జిల్లా కేంద్రాల నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు యోగాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా మలచాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన భాగస్వామ రిజిస్ట్రేషన్ల ద్వారా కోటి 7లక్షల 41 వేల148 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. జిల్లాల జనాభా ప్రతిపాదికన కోటి 4 లక్షల 93 వేల 947 మందితో రిజిస్ట్రేషన్లు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, దీనిని అధిగమించి అదనంగా 2 లక్షల 47వేల 201 మంది పేర్లు నమోదు చేసుకున్నారు.

మరోవైపు 26 థీమాటిక్ యోగాసన కార్యక్రమాలు జరగ్గా 35,603 మంది పాల్గొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో 56 కార్యక్రమాలు జరగ్గా 59,458 మంది పాల్గొన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రేపు జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అతిథులుగా పతాంజలి బాబా రాందేవ్, యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

### రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికలు

ఈ కార్యక్రమానికి సమాంతరంగా జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికల ద్వారా కోటి 7లక్షల 41వేల 148 మంది యోగాసనాలు వేయనున్నారు. ప్రతి జిల్లాలో సగటున 4,450 చొప్పున వేదికలు సిద్ధమయ్యాయి. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సంబంధించి ఇందిరాగాంధీ స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియంలో కలిపి పదివేల మంది యోగసనాలు వేయనున్నారు. వీటితోపాటు జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో సోలో ఫర్ఫార్మెన్స్?, బృంద ఫర్ఫార్మెన్స్?, ఉత్తమ ఛాయాచిత్రాలు, దృశ్యం, పాటలు, నినాదాలు, వక్తృత్వ ఇతర పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేయనున్నారు.

### యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామా

యోగాసన కార్యక్రమాలు, ఏర్పాట్లు, ఇతర అంశాల్లో ప్రభుత్వం జిల్లా అధికారుల మధ్య పోటీ పెట్టింది. రిజిస్ట్రేషన్లు, ట్రైనర్లకు శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల ఖరారు, యోగా పోటీల కేటగిరిల్లో జిల్లాల మధ్య పోటీ పెట్టగా అన్ని కేటగిరీల్లో కలిపి ఏలూరు తొలిస్థానంలో నిల్చింది. పశ్చిమగోదావరి జిల్లా-2, శ్రీకాకుళం-3, మార్కాపురం-4, అనంతపురం జిల్లా 5వ స్థానంలో నిలిచింది. యోగాంధ్ర కార్యక్రమాలతో ముఖ్యంగా యువత, మహిళల్లో చైతన్యం కనిపించింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, ఇతర సంఘాలు యోగాంధ్ర కార్యక్రమాలను తమవిగా భావించి విజయవంతం చేశాయి. యోగా ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్న సందేశం ప్రజల్లోనికి వెళ్లింది. దీనివల్లే లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామాగా మారింది.

# ఆర్థిక ప్రగతిపై లోకేష్ కొత్త రోడ్మ్యాప్

**విజయవాడ :** ఏపీలోని టీడీపీ కూటమిలో యువ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జాతీయ స్థాయిలో తన పలుకుబడిని మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీ మంత్రిగా ఆయన కేవలం రాష్ట్రానికే పరిమితం కావడం లేదు. అదే సమయంలో ఢిల్లీకి అనేక సార్లు వెళ్ళి వస్తున్నారు. కేంద్ర మంత్రులను విరివిగా కలుస్తున్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా సమావేశం అవుతున్నారు. తాను చురుకైన యువ నేతగా ఏపీ రాజకీయాల్లో ఉన్నాను అని తెలియచేసేందుకు ఈ పర్యటనలు లోకేష్ కి ఎంతగానో దోహదపడుతున్నాయన్న విశ్లేషణలు ఉన్నాయి.కేవలం దేశ రాజధాని ఢిల్లీకి మాత్రమే లోకేష్ పర్యటనలు పరిమితం కావడం లేదు, ఆయన వివిధ రాష్ట్రాలలో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల మీదనే ఈ పర్యటనలు అని ప్రచారం జరుగుతున్నా వాటితో పాటుగా స్వామి కార్యం అన్నట్లు లోకేష్ ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకులను ముఖ్యమంత్రులను కలుసుకుంటూ వారితే మమేకం అవుతూ యంగ్ డైనమిక్ లీడర్ గా తనను తాను ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉంటే నారా లోకేష్ తాజాగా పశ్చిమ బెంగాల్ కి వెళ్ళారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారితో కోల్ కతాలో భేటీ అయ్యారు. ఇరువురు నేతలు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయాలను చర్చించుకున్నారు. ఏపీలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి లోకేష్ సువెందుకు తెలిపారు. ఏపీలో అత్యధిక మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని కూడా చెప్పారు. శిపశ్చిమ బెంగాల్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఏపీ బెంగాల్ మధ్య ఉన్న సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేద్దామని సువేందుని లోకేష్ కోరడం విశేషం. ఇదే సందర్భంలో పశ్చిమ బెంగాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని, తిరుమలలో పశ్చిమ బెంగాల్ భవన్ నిర్మాణానికి అన్ని విధాలా సాయం అందిస్తామని సువేందుకు లోకేష్ విన్నవించారు.ఇంతకు ముందు ముంబై పర్యటనకు వెళ్ళిన నారా లోకేష్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తో కూడా భేటీ అయి అనేక అంశాలను ముచ్చటించారు. ఇలా లోకేష్ బీజేపీలో కీలకమైన రాష్ట్రాలకు చెందిన ఇద్దరు యువ ముఖ్యమంత్రులతో భేటీలు వేయడం రాజకీయంగా ఆసక్తిని కలిగించే అంశంగానే చూస్తున్నారు ఈ ఇద్దరు నేతలూ బీజేపీలో ఎంతో భవిష్యత్తు ఉన్న వారు కావడం విశేషం. ఇక ఏపీ నుంచి రాజకీయంగా ఎదుగుతున్న నేతగా లోకేష్ ఉన్నారు. దాంతో ఆయన జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న పార్టీ బీజేపీ పెద్దలతో పాటు యువ ముఖ్యమంత్రులతోనూ అదే రకమైన సాన్నిహిత్యం నెరపడం వెనక ముందు చూపు ఉందని అంటున్నారు. రానున్న రోజులలో ఆయన ఇదే తీరులో మరెంత మంది ముఖ్యమంత్రులను కీలక నేతలను కలుస్తారు అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. ఏది ఏమైనా ఏపీకి చెందిన మంత్రిగా ఉన్న లోకేష్ తన పలుకుబడిని జాతీయ స్థాయిలో ఒక క్రమపద్ధతిలో విస్తరించుకుంటున్నారు అన్న మాట అయితే గట్టిగా వినిపిస్తోంది.

జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్ ఏపీ ఆర్థిక ప్రగతిపై సరికొత్త రికార్డు రోడ్మ్యాప్ను ప్రకటించారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కోల్కతాలో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా.. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను భవిష్యత్తులో ఏకంగా 2.4 ట్రిలియన్ డాలర్ల మహా సామ్రాజ్యంగా విస్తరించడమే తమ కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఈ అద్భుత వృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలంటూ పశ్చిమ బెంగాల్కు చెందిన పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార వర్గాలకు ఆయన బహిరంగ పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు ఏ విధంగా దేశంలోనే అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా మారిందో వివరించడానికి మంత్రి లోకేష్ సరికొత్తగా 3ఎ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు. మొదటి 'ఎ' అంటే స్పీడ్ , రెండో 'ఎ' స్టెబిలిటీ , మూడో 'ఎ' సర్వీస్ అని ఆయన అభివర్ణించారు. మీరు మాతో చేతులు కలిపిన మరుక్షణమే.. అది కేవలం మీ ప్రైవేట్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, మా ప్రభుత్వ ప్రాజెక్ట్గా మారుతుంది. పారిశ్రామికవేత్తలు దశాబ్దాల తరబడి అనుమతుల కోసం తిరిగే రోజులకు ఏపీలో స్వస్తి పలికాం. స్పీడ్ గవర్నెన్స్ ద్వారా నిర్ణీత కాలంలోనే పనులు పూర్తి చేసి చూపిస్తాం అని లోకేష్ కార్పొరేట్ వర్గాలకు గట్టి నమ్మకాన్ని ఇచ్చారు. ఇదే తరుణంలో జాతీయ స్థాయిలో రాజకీయ స్థిరత్వాన్ని అందిస్తూ, దేశాన్ని సంస్కరణల వైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.ఈ పర్యటనలో భాగంగా ఐసీసీ సదస్సుతో పాటు కోల్కతా కేంద్రంగా ఉన్న పలువురు ప్రముఖ జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలకు చెందిన టాప్ సీఈఓలతో విడివిడిగా భేటీ అయ్యారు. రాబోయే ఐదేళ్లలో ఏపీలో 78.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించేందుకు తెచ్చిన నూతన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ గురించి వారికి వివరించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో భారీ గ్రీన్ ఎనర్జీ హబ్ను ప్లాన్ చేస్తున్న పారిశ్రామిక దిగ్గజాలు.. ఏపీలో ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం, పోర్టు ఆధారిత మౌలిక వసతుల వైపు దృష్టి సారించేలా లోకేష్ తన ప్రతిపాదనలను ముందుంచారు.మంత్రి లోకేష్ ప్రతిపాదించిన ఈ 2.4 ట్రిలియన్ డాలర్ల విజన్, త్రీ ఎస్ ఫార్ములా కోల్కతా పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. కేవలం విధానాల ప్రకటనలకే పరిమితం కాకుండా, అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ స్థాపన, ఐటీ కారిడార్ల విస్తరణ వంటి ప్రత్యక్ష ప్రాజెక్టులను లోకేష్ ఈ పర్యటనలో ప్రొజెక్ట్ చేశారు. ల్యాండ్ అక్విజిషన్ వేగవంతం చేస్తామని, పారిశ్రామికవేత్తలకు ఎర్రటి తివాచీ పరుస్తామని మంత్రి లోకేష్ ఇచ్చిన భరోసాతో బెంగాల్కు చెందిన పలు మల్టీనేషనల్ కంపెనీలు త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్లో పర్యటించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## ప్రభుత్వ అనుమతులు లేని చెరువుల పనులు నిలిపివేత



డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల పరిధిలోని దొంతికుర్రు నుంచి పల్లం వెళ్లే రోడ్డులో ఏవిధమైన అనుమతులు పొందకుండా అక్రమంగా తవ్వుతున్న చెరువుల పనులను కాట్రేనికోన తహసిల్దార్ రవి కిరణ్ శనివారం నిలుపుదల చేయించారు. తమ పొలాలకు ఆనుకుని ఉన్న భూములను కొందరు వ్యక్తులు లీజుకు తీసుకుని చెరువులు తవ్వుతున్నారని గ్రామానికి చెందిన కేశనకుర్తి పద్మ కుమార్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని గ్రీవెన్స్ సెల్ లో పిర్యాదు చేశారు. ఆయన పిర్యాదును పురస్కరించుకుని తహసీల్దార్ రవి కిరణ్, ఎఫ్ డీఓ చలపతి లు ఆ ప్రాంతానికి చేరుకుని చెరువులు తవ్వుతున్న భూములను పరిశీలించారు. వాటిలో ఒక రైతుకు మాత్రమే చెరువు తవ్వకానికి అనుమతి పొందారని, మిగిలిన వారు ఏవిధమైన అనుమతులు పొందకుండా చెరువులు తవ్వుతిన్నట్లు గుర్తించారు. అనుమతులు పొందకుండా చెరువులు తవ్వినట్లయితే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. చెరువుల తవ్వకం వల్ల తమ పంట భూములు చౌడుగా మారి మారతాయని, పంటలు పండవని స్థానిక రైతులు తహసిల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల తవ్వకం పనులను పూర్తిగా నిలుపుదల చేయించి తమకు న్యాయం చేయాలని తహసిల్దార్ ను కోరారు. అక్రమ చెరువులు తవ్వుతున్న వారి వివరాలు సేకరించామని, నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపించి తదుపరి చర్యలు తీసుకుంటామని ఎఫ్ డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెయ్యల రవికుమార్, దండుప్రోలు సత్యం, మల్లాడి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరి

- యోగా గురువు యన్. దయాకర్



మానసిక ప్రశాంతత కోసం యోగ తప్పనిసరని యోగా గురువు యన్. దయాకర్ తెలిపారు. జూన్ నెల 21వ తేదీ జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తు వేడుకల్లో భాగంగా స్థానిక డాక్టర్ బి.జె.ఎస్. ఆర్ జూనియర్ కళాశాల నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువులు ఎన్నో సంవత్సరాలు నుంచి పాఠశాలల్లో యోగ నేర్పిస్తున్నటువంటి యోగా గురువు ఎన్ .దయాకర్ వారి శిష్యులు , కళాశాల విద్యార్థులు, మరియు కళాశాల లోని గురువులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి మానసిక శారీరక సమస్యలు దృశ్యా యోగ అత్యవసమని ప్రతి ఒక్కరి యోగాసనం చేయాలని మానసికంగా దృఢంగా ఉండాలని దానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బిజివేముల వీరశేఖర్ రెడ్డి,లెక్చరర్స్ బి. గురవయ్య సుదర్శన్ ,జయసుబ్బారెడ్డి, రాయుడు,రమణమ్మ,మహేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే పోలీసుల మొదటి బాధ్యత సీఐ రామకృష్ణ





సమాజంలో మహిళలు భయం లేకుండా జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని బద్వేల్ అర్బన్ సీఐ బి. రామకృష్ణ అన్నారు. శనివారం బద్వేల్ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారుల ఆధ్వర్యంలో 'మహిళా సాధికారత - భద్రత' అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐ రామకృష్ణతో పాటు అర్బన్ ఎస్ఐ చిరంజీవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ మాట్లాడుతూ మహిళల రక్షణకు బద్వేల్ పోలీసులు ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తారని భరోసా ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మహిళలు వేధింపులకు గురైనా లేదా ఏదైనా ఆపదలో ఉన్నా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సీఐ సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకోవాలని కోరారు. 112 అత్యవసర పోలీసు సహాయం కోసం181 మహిళల ప్రత్యేక హెల్ప్లైన్ ఈ నెంబర్లు రోజులో 24 గంటలూ పనిచేస్తాయని, ఫోన్ చేసిన కొన్ని నిమిషాల్లోనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తారని ఆయన తెలిపారు. ప్రస్తుత డిజిటల్ యుగములోఈ రోజుల్లో మహిళలు సోషల్ మీడియాను చాలా జాగ్రత్తగా వాడాలని ఎస్ఐ చిరంజీవి సూచించారు. ఫోన్లకు వచ్చే తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఫోటోలను పంచుకోవద్దని సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తూ, వారి భద్రత కోసం పోలీసులతో కలిసి ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మెప్మా అధికారులను పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి..



కంబదూరు మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అనుబోలు వెంకటరమణ, శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి విపక్షనేత కరుణం రామ్మోహన్ చౌదరి, మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అందమైన పల్లెలే అభివృద్ధికి సోపానాలు.





- నియోజకవర్గంలో ప్లాస్టిక్ రహిత పారిశుధ్య విప్లవం సాధిద్దాం.
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**దెందులూరు, పెన్ సత్తా, జూన్ 20:**కూటమి ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా రోడ్ల పై స్వయంగా చెత్త సేకరించిన ప్రజా నాయకుడు చింతమనేని. దెందులూరు జాతీయ రహదారి, మల్కాపురం గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేసే కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

గ్రామాల్లో బహిరంగ చెత్త వేయడం పై నిషేధం, ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. ఎమ్మెల్యే చింతమనేని తో కలిసి శ్రమదానంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు. పరిశుభ్ర మైన వాతావరణం, ప్లాస్టిక్ రహిత పల్లెలే ఆరోగ్యకర మైన సమాజానికి పునాదులని, అందమైన పల్లెలను నిర్మించుకోవడం ద్వారానే అభివృద్ధికి నిజమైన మార్గదర్శకులుగా నిలపగలమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" మహోద్యమంలో భాగంగా శనివారం ఉదయం నియోజకవర్గ పరిధిలో విస్తృత శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు. జాతీయ రహదారి వద్ద క్లీన్ అండ్ గ్రీన్. ముందుగా దెందులూరు మండలం దెందులూరు జాతీయ రహదారి సమీపంలో జరిగిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' (క్లీన్ అండ్ గ్రీన్ థీమ్) కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఆయన స్వయంగా రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు చెల్లాచెదురుగా పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చేతులతో ఏరివేసి పారిశుధ్య కార్మికుల్లో, ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఏలూరు రూరల్ మండలం మల్కాపురం గ్రామం వద్ద నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని పాల్గొన్నారు. అక్కడ కాలువల వద్ద, రహదారుల పక్కన పారవేసిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను స్వయంగా ఏరివేస్తూ పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామం లోనూ బహిరంగంగా చెత్త వేయడాన్ని పూర్తిగా నిషేధించడంతో పాటు, ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మైన గ్రామాలు ఆరోగ్యకరమైన ప్రజా జీవనానికి ఎంతగానో దోహదపడతాయని, ప్రజలంతా బాధ్యతగా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో దెందులూరు సొసైటీ చైర్మన్ గారపాటి కొండయ్య చౌదరి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ తోట ఏసమ్మ, మండల పార్టీల అధ్యక్షులు నాగనబోయిన సత్యనారాయణ, ఈడుపుగంటి అనిల్, కూటమి నాయకులు ఇప్పిలి వెంకటేశ్వర రావు వైవీఆర్, కమ్మ శివరామకృష్ణ, నేతల రవి, తిలక్, వెలమాటి రాంబాబు, దెందులూరు ఎమ్మార్వో బత్తిన సుమతి, దెందులూరు ఎంపీడీవో ప్రతాప్, సహా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.



- అనకాపల్లిలో ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు.
- రక్తదాన శిబిరం, ప్రతిభా పురస్కారాలు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 20:** రెవెన్యూ శాఖ ఉద్యోగుల సంక్షేమం, వారిలో సేవా స్ఫూర్తి, పరస్పర సౌహార్ద్రాన్ని పెంపొందించడమే లక్ష్యంగా అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్. ప్రజారోగ్య పరి రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసర మైన మందులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఆమెతో పాటు జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ కూడా రక్తదానం చేసి ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొందించే సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం పలు విస్తృత సేవా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించారు.

?ప్రతిభావంతు లైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ?రెవెన్యూ ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేలా, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు తలిదండ్రుల కష్టం ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ?పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం? గత ఏడాది కాలంలో పదవీ విరమణ పొందిన రెవెన్యూ ఉద్యోగుల సేవలను ఈ వేదిక పై ప్రత్యేకంగా కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి సేవలందించిన మాజీ ఉద్యోగుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ అండగా 'చిరు సాయం' ? విధుల నిర్వహణలో ఉంటూ దురదృష్టవశాత్తూ మరణించిన రెవెన్యూ ఉద్యోగుల కుటుంబాలను ఈ వేడుకల్లో గుర్తుచుకున్నారు. వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ, కలెక్టర్ చేతుల మీదుగా చిరు ఆర్థిక సహాయాన్ని అందజేసి, ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీ సాయి నాట్య భారతి అకాడమీ వారిచే నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, స్థానిక రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది మరియు ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' లో భాగంగా ఆపరేషన్-క్లీన్ స్వీప్ విజయ క్రిష్ణన్.

గొలుగొండ పంచాయితీ లో శ్రమదానం చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్.

**అనకాపల్లి (గొలుగొండ), పెన్ సత్తా, జూన్ 20 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్-క్లీన్ స్వీప్ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వయంగా పార పట్టి కాలువలను పరిశుభ్రం చేశారు.

కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ ఇతర సానిటరీ అధికారులు మరియు అందరూ కలిసి కాలువలలో వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించి ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో' విలీనం అవ్వాలని ఈరోజు నిర్వహించే ఆపరేషన్-క్లీన్ స్వీప్ కార్యక్రమములో యంత్రాంగం సామాజిక బాధ్యత లోనూ ఎప్పుడూ ముందుండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమును ప్రతి ఒక్కరూ తమ దైనందిన శైలిలో జీవితంలో భాగం చేసుకోవాలని ముఖ్యమైన అంశాల పై సిబ్బందికి, ప్రజలకు పిలుపునిచ్చారు రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి, కార్యాలయం మరియు ఇళ్ల మురికి కాలువలను శుభ్రం చేసుకొనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. స్వచ్ఛత అనేది ఒక్క రోజుతో ముగిసేది కాదు. మన కార్యాలయ పరిసరాలు కాలువలు ఎంత పరిశుభ్రంగా, శు భ్రంగా ఉంటేనే పని చేసే సిబ్బందికి అంతటి ఉత్సాహం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సానిటరీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' లో భాగంగా "నీరు-మీరు" అమలు జిల్లా ఎస్పీ

- జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శ్రమదానం చేసిన ఎస్పీ, సిబ్బంది.
- వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల.
- వేడిని జయించండి అంశాల పై ప్రత్యేక కార్యాచరణ.





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 20:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని "నీరు-మీరు"లి పిలుపునకు అనుగుణంగా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల ప్రస్తుత తీవ్రమైన వేసవి పరిస్థితులను తట్టుకునేలా "వేడిని జయించండి" అనే అంశాల పై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది. ?ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా చీపురు పట్టి, కార్యాలయ ఆవరణ లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఇతర అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఆవరణ లోని వ్యర్థాలను, చెత్తా చెదారాన్ని తొలగించి ఉత్సాహంగా "శ్రమదానం" నిర్వహించారు. ఎస్పీ సందేశం సామాజిక బాధ్యత - 'నీరు-మీరు' లీనమవ్వాలి. ?ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం కేవలం శాంతి భద్రతల పరి రక్షణ లోనే కాకుండా, సామాజిక బాధ్యత లోనూ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీరు-మీరు" ను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన అంశాల పై సిబ్బందికి, ప్రజలకు పిలుపునిచ్చారు.

రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయం మరియు ఇళ్ల వద్ద వర్షపు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి. ఇందుకోసం ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నీటి ప్రతి చుక్కా అమూల్యమైనదే, ఎక్కడా నీటి వృధా జరగకూడదు.

? ప్రస్తుత వేసవి తీవ్రత కఠిన మైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో తగినంత నీరు, ఓఆర్ఎస్ లేదా మజ్జిగ తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. స్వచ్ఛత అనేది ఒక్క రోజుతో ముగిసేది కాదు. మన కార్యాలయ పరిసరాలు ఎంత పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంటే పని చేసే సిబ్బందికి అంతటి ఉత్సాహం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం లభిస్తాయి. జిల్లాను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో, 'నీరు-మీరు' కింద ప్రకృతి వనరులను కాపాడుకోవడంలో మరియు వేసవి వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది భాగస్వాములు కావాలి తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు: బాల సూర్యారావు, లక్ష్మి, శ్రీనివాస రావు, సతీష్, పిల్లా రమేష్, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, అంజిబాబు, జిల్లా పోలీస్ కార్యాలయానికి చెందిన ఇతర విభాగాల సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ద

# సముద్రంలో చేపల మృత్యువాత పై సమగ్ర విచారణకు హోం మంత్రి ఆదేశం

కొప్పిశెట్టి వెంకటేష్





**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 20:** బోయపాడు సముద్రతీరంలో భారీగా చేపలు చనిపోవడంపై పూర్తిస్థాయి విచారణకు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. బోయపాడు తీరంలో వేలాదిగా చనిపోయిన చేపలను శనివారం, అడ్డరోడ్డు ఆర్డీవో వి. వి. రమణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున చేపలు చనిపోవడానికి కారణాలు ఏమిటి అనే విషయాలపై సంబంధిత శాఖ అధికారులకు హోం మంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. పరిశ్రమల రసాయనాల వలన లేదా మరి ఏదైనా కారణాల వలన అనే కోణంలో పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామన్నారు.చనిపోయిన చేపలు, ఈ ప్రాంతంలో సముద్ర జలాలను టెస్టులకు పంపించి రిపోర్టు అనంతరం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మత్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో హోం మంత్రి అనిత మాట్లాడడం జరిగిందని రెండు రోజుల్లో నివేదిక వచ్చిన తర్వాత దీనిపై చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈయన వెంట టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, వెలగ శ్రీనివాసరావు, స్థానిక మత్స్యకార నాయకులు తదితరులు ఉన్నారు.

పెన్ సత్తా

ఆదివారం 21 జూన్ 2026

## భూ రికార్డుల ఖచ్చితత్వానికి గ్రౌండ్ ట్రూతింగ్ కీలకం కలెక్టర్ విజయ కృష్ణన్.

- రైతుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి.







**అనకాపల్లి (గొలుగొండ), పెన్ సత్తా, జూన్ 20:** రైతుల భూ రికార్డులు, పాస్ పుస్తకాలలో ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు కావడానికి భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూథింగ్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు.
శనివారం ఉదయం గొలుగొండ మండలం కొత్తమల్లెంపేట గ్రామంలో నిర్వహించిన భూ నిజనిర్ధారణ క్షేత్ర స్థాయి తనిఖీలో భాగంగా సర్వే నంబర్-13 పరిధి లోని రైతులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల వ్యక్తిగత వివరాలు, భూ యాజమాన్య సమాచారం స్పష్టంగా నమోదు కావాలని, పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళనలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, ఏ.డి. సర్వే గోపాల్ రావు, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, రీ-సర్వే డీటీలు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల సంరక్షణలో నిర్లక్ష్యం వద్దు - పనుల నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

సోద్యం గ్రామంలో జలధార-జలహారతి కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.






**అనకాపల్లి( గొలుగొండ), పెన్ సత్తా, జూన్ 20:** గొలుగొండ మండలం సోద్యం గ్రామం లోని గురుమాన్ చెరువులో నిర్వహిస్తున్న జలధార-జలహారతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువులో జరుగుతున్న పనుల పురోగతి, అమలు తీరును సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చెరువు పనులు ఎప్పుడు ప్రారంభించారో, చెరువుకు నీరు ఏ మార్గం ద్వారా వస్తుందో, పనులకు కార్మికులు ఏ సమయంలో హాజరవుతున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల హాజరు వివరాలు, ప్రస్తుతం ఎంత మంది పని చేస్తున్నారో, రోజుకు ఒక్కొక్కరికి ఎంత వేతనం చెల్లిస్తున్నారో, వేతనాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే అంశాల పై ఆరా తీశారు. ఉపాధి హామీ పనుల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, కూలీలకు వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి వనరుల పరి రక్షణ, చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడేలా పనులు చేపట్టాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, సంబంధిత శాఖల అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు స్మృతి వనం కృష్ణదేవి పేట లో యోగాంధ్ర కార్యక్రమం.

**యోగాసనాలు వేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్ జాయింట్, కలెక్టర్ శౌర్యమాన్ పటేల్.**







**అనకాపల్లి (గొలుగొండ), పెన్ సత్తా, జూన్ 20:** గొలుగొండ మండలంలో శనివారం ఉదయం కృష్ణదేవి పేట అల్లూరి సీతారామరాజు స్మృతి వనంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొని యోగాసనాలు వేశారు. పెద్ద సంఖ్యలో పాల్గొని యోగ సాధన చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు శృతి వనములో యోగాసనాలు వేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత గొప్ప ప్రాచీన వారసత్వ సంపద అని, యోగాలో ప్రపంచానికే మన దేశం మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, నేడు అనేక దేశాలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవడం భారతదేశానికి గర్వకారణమని అన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితుల్లో యోగా ఒక వరంలా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దయినందిన జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజూ కొంత సమయం యోగ సాధనకు కేటాయించాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంత మైన, ఆనందకర మైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో నర్సీపట్నం మండల స్పెషల్ ఆఫీసర్స్ ఎంపీడీవోస్ తహసిల్దార్లు, జిల్లా అధికారులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర--2026 రాష్ట్ర స్థాయి పోటీల్లో అనకాపల్లి జిల్లా ప్రతిభ చాటింది.

- మూడు విభాగాల్లో బహుమతులు సాధించిన జిల్లా యోగా క్రీడాకారులు.



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 20:** యోగాంధ్ర--2026 రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో అనకాపల్లి జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారు. మహిళల 19--35 సంవత్సరాల వయస్సు విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన మళ్ళ శ్రీహిత రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అలాగే మహిళా సోలో యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో జిల్లాకు చెందిన సి.హెచ్. జయ ద్వితీయ బహుమతి సాధించారు. సింక్రనైజ్డ్ యోగా 36 సంవత్సరాలు పైబడిన సీనియర్ మహిళా విభాగంలో అనకాపల్లి జిల్లాకు చెందిన కే. అర్చన బృందం రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని అందుకుంది. విజేతలకు విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.
రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలను జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, క్రీడాభిమానులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో అలరించిన యోగాసనాలు








**నక్కపల్లి,పెన్ సత్తా,జూన్ 20 :** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో యోగాసనాలు అలరించాయి. ఎంపీడీవో కె.చలపతిరావు, ఎంఈవోలు కె.నరేశ్, నాగన్నదొర సూచనల మేరకు పలు హై స్కూళ్లల్లో ప్రొటోకాల్ యోగాసనాలపై పీఈటీలు బాల, బాలికలకు గత రెండు వారాల నుంచి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.జూన్ 21 ఆదివారం 12వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా వాడవాడలా యోగాసనాల ప్రదర్శన చేయనున్నారు. శనివారం దేవవరం జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం వేమగిరి నూకరాజు, పీఈటీ దుంగా నాగరాజు పర్యవేక్షణలో బాల, బాలికలు చేసిన యోగా విన్యాసాలు విశేషంగా అలరించాయి. గొడిచెర్ల జడ్పీ హైస్కూల్లో పీడీలు లోవకృష్ణ, నర్సింగరాజు, దివ్య గ్రామస్తులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. నక్కపల్లి గర్ల్స్ హైస్కూల్లో పీడీలు పి. ఆదిలక్ష్మి, ఎ. లోచిని ఆధ్వర్యంలో పిల్లలకు ప్రొటోకాల్ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు.

**నేడు మండల కేంద్రంలో యోగాంధ్ర**

మండల కేంద్రమైన నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద 12వ అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని ఆదివారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎంపీడీవో కె.చలపతిరావు చెప్పారు. ఉదయం 6-30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

## బోయపాడు సముద్ర తీరం లో చేపలు చనిపోవడానికి రసాయన పరిశ్రమలే కారణం

సీపీఎం అప్పలరాజు ఆరోపణ



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 20:**అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం, బోయపాడు సముద్రతీరం లో శనివారం మధ్యాహ్నం వేలాది చేపలు చనిపోవడానికి రసాయన పరిశ్రమలే కారణమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం అప్పలరాజు అన్నారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మత్స్యకారులతో కలిసి చనిపోయిన చేపలు పరిశీలించారు.ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ హెటిరో డ్రగ్స్ రసాయన కంపెనీ యాజమాన్యం పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా కంపెనీలో వాడే వ్యర్థజలాలను శుద్ధి చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా పైపులైన్ సముద్రం లో కి వదలడం వలన సుమారు ఆరు కిలోమీటర్ల మేరకు టన్నులు కొలది చేపలు చనిపోయి ఒడ్డుకు చేరాయన్నారు.దీని కారణంగా మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని చేపలు చనిపోవడానికి కారణమైన హెటిరోడ్రగ్స్ యాజమాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటువంటి సంఘటనలు అనేక సందర్భాల్లో జరుగుతున్న ప్రభుత్వ అధికారులు హెటిరో డ్రగ్స్ యాజమాన్యాన్ని కాపాడే విధంగా రిపోర్టు తయారు చేసి ఇస్తున్నారన్నారు. వెంటనే ఈ సంఘటన పై మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా చేపలు కు పోస్ట్ మార్టం చేయించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.సంఘటనా స్థలానికి అడ్డు రోడ్డు రెవెన్యూ డివిజన్ అధికారి వి.వి.రమణ వచ్చి పరిశీలించారన్నారు. ఇటువంటి సంఘటనలు అనేక సందర్భాల్లో జరుగుతున్న ప్రభుత్వ అధికారులు సరైన పద్ధతి లో స్పందించి చర్యలు తీసుకోకపోవడం వలన ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అని అప్పలరాజు ఆయనకు తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారి స్పందించిస్తూ ఈ సంఘటన పై దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మహేష్ బాబు, మత్స్యకారుల సంఘం నాయకులు జీ.సోమేశ్వరరావు,కె.దేముడు, గోవింద్ ,చిన్నారి, ప్రసాద్,దార్ల,రాజు తదితరులు పాల్గొన్నారు

# విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు మంత్రి సవిత.

- నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రద జీవనమే లక్ష్యం.
- ఉచిత విద్యుత్ తో చేనేత కుటుంబాల్లో వెలుగులు.
- క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటుతో నిత్య ఉపాధి.
- ఆప్కో, లేపాక్షి షోరూమ్ ల ప్రక్షాళన.
- ఆప్కో డిజిటైలేజేషన్ కు స్కోచ్ అవార్డు రాక.
- త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం.
- అమరావతిలో 10 ఎకరాల్లో నిఫ్ట్ ఏర్పాటు.
- ఖాదీ, గ్రామీణ మండలి ద్వారా యువతకు ఉపాధి మంత్రి సవిత.



**అమరావతి, పెన్ సత్తా, జూన్ 20:** రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రద మైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం చుట్టనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విదేశాల్లో కూడా లేపాక్షి షోరూమ్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు. అమరావతి లోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల ప్రగతి పై శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నారు. చేనేత రంగానికి పూర్వవైభం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే టెక్స్ టైల్స్ అప్పారెల్ ఒ గార్మెంట్స్ పాలసీ 2024-29 పాలసీ తీసుకొచ్చామన్నారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగంలో రూ.10 వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గతేడాది విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ టెక్స్ టైల్స్ రంగంలో అయిదు ఒప్పందాలు జరిగాయని, రూ.4,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. వాటిలో కొన్ని పరిశ్రమలకు భూములు, ఇతర మౌలిక సదుపాయలను కేటాయించామన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామని, బడ్జెట్ లో త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయించామని తెలిపారు. 2024-25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. 2025-26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు సరఫరా చేశామన్నారు. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించామన్నారు. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే, వాటిలో నాలుగు చేనేత రంగానికే వచ్చాయన్నారు.

నేతన్న కుటుంబాల్లో 'ఉచిత' వెలుగులు.


నేతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా హామీని నెరవేర్చామని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు అందిస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ. 8,640లు, మరమగ్గం నేతలన్నలకు నెల రూ.1,860లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగుతోందన్నారు. ఉచిత విద్యుత్ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చిస్తున్నామని, ఈ పథకం అమలుతో నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నిండాయని మంత్రి సవిత తెలిపారు. చేనేత కార్మికులకు ఆర్థిక పరిపుష్టి లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు రంగులు వేయడం, బ్లీచింగ్ ఛార్జీలు వేతనాలు పెంచామన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత కార్మికుల గుర్తింపు కార్డులు ఇస్తున్నామని, వస్త్రాలకు క్యూఆర్ కోడింగ్ ఇచ్చి... నేతన్నల కష్టం, వస్త్రం తయారీ గురించి తెలిపేలా ఆ కోడ్ లో పేర్కొంటున్నామని తెలిపారు. ఈ కోడింగ్ తో నకిలీ వస్త్రాల అమ్మకాలకు అడ్డుకట్టపడుతోందన్నారు.

నేతన్నలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రూ.10.44 కోట్లతో 10 చిన్న క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ నిర్మిస్తున్నామని తెలిపారు. మరావతిలో చేనేత, హస్తకళల మ్యూజియం నిర్మించబోతున్నామని వెల్లడించారు. పిఠాపురం లోని ఉప్పాడలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ ప్రాజెక్టుకు రూ.22.50 కోట్లతో చేనేత పార్క్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరావతి లోని శాఖమూరులో పది ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. 7 వేల మంది చేనేతలకు రూ.65.35 కోట్లు ముద్ర రుణాలు మంజూరు. నేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఆద్యం, టాటా తనేరియా, కో ఆప్టెక్స్ వంటి సంస్థలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానంతో కూడా ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్త కళారూపాలు ఒకే చోట విక్రయించేలా షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆప్కో బ్రాండ్ నిలిబెట్టేలా షో రూమ్ ల్లో కేవలం మగ్గం మీద నేసే వస్త్రాలను విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆప్రో షో రూమ్ లను ప్రక్షాళన చేస్తున్నామని, షో రూమ్ ల్లో రెడీ మేడ్ వస్త్రాల అమ్మకాలతో పాటు కొత్త స్టాక్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారదర్శకత పెంచేలా ఆప్కోలో కంప్యూటరీకరణ చేపట్టామని, డిజిటల్ పే మెంట్లు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆప్కోలో డిజిటలైజేషన్ కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు 2025 లభించిందన్నారు. ఆప్కో ద్వారా 24 నెలల కాలంలో రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత రాష్ట్రంలో అయిదు చోట్ల పుట్టపర్తి,ఎమ్మిగనూరు, ప్రొద్దుటూరు, టెక్కలి, అనకాపల్లిలో ఆప్కో షో రూమ్ లు ఏర్పాటు చేశామన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, రెండేళ్లలో ఎగ్జిబిషన్ల ద్వారా రూ.20 కోట్ల మేర చేనేత వస్త్రాలు అమ్మకాలు జరిపామన్నారు. 40, 50 శాతం డిస్కౌంట్లతో చేనేత వస్త్రాల అమ్మకాలు చేస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా సోషల్ మీడియాలో విస్తృతం ప్రచారం చేస్తున్నామన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు చెల్లిస్తున్నామని, గత డిసెంబర్, జనవరి నెలలో రూ.9 కోట్లకు పైగా బకాయిలను చేనేత సహకార సంఘాల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. హస్త కళాకారులకు గౌరవప్రద జీవనమే లక్ష్యం. రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారుల గుర్తించామని, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ గౌరవ ప్రద జీవనం అందజేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 19 లేపాక్షి షో రూమ్ ల ఉన్నాయని, వాటన్నింటినీ ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే రాజమండ్రి ఎయిర్ పోర్టులో లేపాక్షి షో రూమ్ ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లోనూ లేపాక్షి షో రూమ్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కళాక్షి వాట్సాప్, తరంగా సేవ పేరుతో ఆన్ లైన్ లోనూ హస్త కళల విక్రయాలు చేస్తున్నామన్నారు. లేపాక్షి షో రూమ్ ల పారదర్శకంగా నిర్వహణకు తరంగా ఏపీ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ రూపకల్పన చేశామన్నారు. హస్త కళారూపాల అమ్మకాలు పెరిగేలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 65 ఎగ్జిబిషన్ల ఏర్పాటు చేశామన్నారు. 202424-25 లో 56.47 కోట్లు, 2025-26లో రూ.60.78 కోట్ల అమ్మకాల హస్త కళారూపాల అమ్మకాలు జరిపామన్నారు. హస్త కళాకారులను ప్రోత్సహించేలా అవార్డుల బహుకరించామని, 20 మంది కళాకారులకు రూ.3 లక్షల వరకు నగదు బహుమతి అందజేశామని తెలిపారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడెక్ట్(ఓడీ ఓపీ) కింద ప్రతి జిల్లా నుంచి హస్త కళలకు గుర్తింపునకు కృషి చేస్తున్నామన్నారు. విశాఖపట్నం సీఐఐ - 2025 సదస్సు, సింగపూర్ లో జరిగిన భారతదేశ గణతంత్ర వేడుకలకు, హాంకాంగ్ మరియు ఇతర అంతర్జాతీయ వేడుకలకు ఏపీ హస్త కళల గిఫ్ట్ బాక్స్ లు సరఫరా చేశామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఈజిపి) పథకం కింద 2024-25లో 974 యూనిట్లు స్థాపించి, రూ.38.51 కోట్ల మార్జిన్ మనీ అందజేసి, 10,714 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. 2025-26లో 2,319 యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయించామని, వాటికి రూ.70.15 కోట్ల మార్జిన్ మనీ మంజూరు చేశామని తెలిపారు. ఈ యూనిట్ల స్థాపన ద్వారా 25,509 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా 463 మంది యువతకు, మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, కాగితం తయారీ, కొవ్వొత్తుల తయారీ తదితర ఉపాధి ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వ పాలనతో 'చేనేత'కు తీవ్ర నష్టం. 2014-19 చేనేత రంగానికి సర్ణయుగమని, ఆనాటి టీడీపీ ప్రభుత్వం నేతన్నల మేలు కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి సవిత తెలిపారు. తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో అన్ని రంగాల మాదిరిగానే చేనేత రంగానికి తీవ్రనష్టం కలిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో, నేతన్నలు ఊపిరిపీల్చుకోగలిగారని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సీఈవో సింహాచలం, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బోయపాడు సముద్ర తీరంలో భారీగా చేపలు మృత్యువాత







## ఫార్మా కంపెనీల రసాయన వ్యర్థాలే కారణమని మత్స్యకారుల ఆందోళన

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 20:** మండలంలో రాజయ్యపేట శివారు బోయపాడు సముద్రతీరంలో భారీగా చేపలు చనిపోయి శనివారం సముద్రతీరానికి కొట్టుకొచ్చాయి. సుమారు 6 కిలోమీటర్ల మేర వేల సంఖ్యలో చేపలు మృత్యువాత పడ్డాయి.సముద్ర తీర వెంబడి లక్ష్మీపురం నుండి రాజయ్యపేట వరకు ఆరు కిలోమీటర్ల పైగా భారీగా చేపలు చనిపోయి ఒడ్డుకు చేరడంతో మత్స్యకారుల్లో ఆందోళన మొదలయ్యింది. పాయకరావుపేట నియోజకవర్గంలో రాజయ్యపేట సముద్ర తీరంలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ పాయకరావుపేట మండలం వెంకటనగరం సముద్ర తీరంలో డెక్కన్ కెమికల్ ఫార్మా కంపెనీలు పెట్టినప్పుడు నుండి భారీ సంఖ్యలో చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

ఈ రెండు ఫార్మా కంపెనీల రసాయనాల వ్యర్ధాలు శుద్ధి చేయకుండా పైపులైన్లు ద్వారా సముద్రంలోకి పంపించడం వలన చేపలు మృత్యువాత పడుతున్నాయని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే మత్స్య సంపద లేక ఇతర ప్రాంతాలకు మత్స్యకారులు చేపల వేటకు వలసలు వెళ్ళవలసి వస్తుందని ఈ ఫార్మా కంపెనీల వలన మత్స్య సంపద నశించిపోతుందని నియోజకవర్గం మత్స్యకార గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.వెంటనే ప్రభుత్వం ఈ ఫార్మా కంపెనీల పై దృష్టి పెట్టి అక్రమ రసాయన వ్యర్థాలను అరికట్టాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఫార్మా కంపెనీల రసాయన వ్యర్ధాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదిలేస్తున్నారని పర్యావరణ శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 18 మత్స్యకారు గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మత్స్యకారులు చేపల వేట పై జీవన సాగిస్తున్నారు.

ఈ విషయంపై ప్రభుత్వం చొరవ తీసుకొని ఫార్మా కంపెనీల రసాయన వ్యర్ధాలను అరికట్టి మత్స్య సంపదను కాపాడాలని కోరుతున్నారు.

# ఓటు సమగ్ర పరిశీలనపై బి ఎల్ ఏ లకు వైయస్సార్సీపి అవగాహన సదస్సు





**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 20:**నక్కపల్లి మండలంలో ఎస్ ఐ ఆర్ సర్వేపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏల అవగాహన సదస్సు శనివారం జరిగింది. ముందుగా ఇటీవల గుండుపోటుతో మరణించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర బూత్ కమిటీ సభ్యుడు గొర్ల బాబురావుకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ జాబితా సవరణపై నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో బీఎల్ఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డి. వి సూర్యనారాయణ రాజు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, 75 మంది బీఎల్ఏలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా/మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవతో రైతులకు రెట్టింపు భరోసా.

- హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత.
- ఎస్. రాయవరం సైతారుపేటలో జిల్లా స్థాయి కార్యక్రమం.
- రైతుల ఖాతాల్లో రూ.158.04 కోట్ల జమ.





**రాయవరం, పెన్ సత్తా, జూన్ 20:** రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకాల నిధుల విడుదల సందర్భంగా ఎస్. రాయవరం మండలం సైతారుపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం - కిసాన్) 23 వ విడతతో పాటు అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి ప్రారంభించగా, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా అనకాపల్లి జిల్లాలో సైతారుపేటలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల ఆదాయం పెంపు, సాగు వ్యయాల తగ్గింపు లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించడం వల్ల వ్యవసాయ రంగానికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 2,42,536 మంది అర్హులైన రైతులకు రూ.158.04 కోట్ల ఆర్థిక సహాయం అందనున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.5,000, రాష్ట్ర ప్రభుత్వం రూ.2,000 చొప్పున కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి రైతు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల

రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం- కిసాన్ నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగిన బంగాల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో 23వ విడత కింద మొత్తం రూ.18,880 కోట్లను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. పీఎం- కిసాన్ నిధులతో పాటు రూ.590 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మాట్లాడారు. “ఎన్నికల అనంతరం బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొదటిసారిగా మీ ముందుకు వచ్చే భాగ్యం ఈరోజు నాకు కలిగింది. బంగాల్‌కు మళ్లీ పూర్వ వైభవం వస్తున్నట్లు నాకు అనిపిస్తోంది. సంకెళ్లు తెంచుకుని బంగాల్ సరికొత్త అభివృద్ధి పథంలో పయనిస్తోంది. బంగాల్ గాలిలో ఓ స్వచ్ఛత, ప్రజల ముఖాల్లో కొత్త కాంతి, నమ్మకం స్పష్టంగా తెలుస్తోంది. ఓటు ఎలాంటి మార్పును తీసుకురాగలదో బంగాల్‌ను చూస్తే స్పష్టంగా అర్థమవుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న మార్పు ప్రజాస్వామ్య ప్రక్రియ శక్తిని నిరూపిస్తోంది. “



### గత ప్రభుత్వం సరిహద్దు కంచె ప్రక్రియను అడ్డుకుంది!

మరోవైపు, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో సరిహద్దు కంచె నిర్మాణం గురించి మోదీ ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఈ ప్రక్రియను అడ్డుకుందని ఆరోపించారు. అయితే, బంగాల్?లో నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వం ఆ ప్రక్రియ తిరిగి ప్రారంభించిందని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో అవినీతి, ప్రజల నిధులను దోచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ పేర్కొన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, ఆ తర్వాత వామపక్షాలు, ఆపై టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ, బంగాల్‌ను అభివృద్ధి చేయలేదని మోదీ విమర్శించారు. బదులుగా, వారు దానిని అక్రమ చొరబాటుదారులకు కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. భారతదేశ అభివృద్ధికి దిక్సూచిగా నిలవగలిగే సామర్థ్యం ఉన్న బంగాల్, ముందుకు సాగడానికి బదులుగా వెనుకబడిపోయిందన్నారు.


### దేశ విభజన సమయంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకం

ఇదిలా ఉండగా, శ్యామా ప్రసాద్ ముఖర్జీకి మోదీ నివాళు లర్పించారు. దేశ విభజన సమయంలో బంగాల్‌లోని కొంత భాగం భారతదేశంలోనే ఉండేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. “బంగాల్‌ను పాకిస్థాన్‌లో భాగం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు, కాంగ్రెస్ ఆ కుట్రపూరిత శక్తుల ముందు తలొగ్గింది. ఆ సమయంలోనే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దీనికి వ్యతిరేకంగా గళమెత్తారు. 1947 ఏప్రిల్‌లో ఆయన ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఆమోదింపజేశారు. బంగాల్ మొత్తం పాకిస్థాన్‌లో భాగం కాదని ప్రకటించారు. ఫలితంగా, బంగాల్‌ను విభజించాలని భావించిన వారికి అది సాధ్యం కాదని అర్థమైంది. తద్వారా బంగాల్ దేశంలోనే నిలిచిపోయింది. స్వాతంత్ర్యం తర్వాత రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి కూడా, దానిని కాపాడిన అదే స్ఫూర్తి అవసరమైంది” అని మోదీ పేర్కొన్నారు. ఇక, బంగాల్ దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యాన్ని కూడా మోదీ ప్రస్తావించారు. బంగాల్? రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన పరిస్థితుల గురించి యువత తెలుసు కోవాల్సిన అవసరం ఉందన్నారు. వలస పాలన కాలంలో బంగాల్ అపారమైన బాధలను అనుభవించిందని, ఆ ప్రాంతం ఎన్నో త్యాగాలు చేసిందని, తీవ్రమైన కష్టాలను భరించిందని తెలిపారు. అంతకుముందు, రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, పశుసంవర్ధక రంగాల్లో దేశవ్యాప్తంగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనులను మోదీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. బంగాల్ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మోదీ అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్

కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందని, అయితే ప్రస్తుతం అదే ప్రాంతం దేశ ప్రగతి, అభివృద్ధికి ప్రధాన ద్వారంగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మయూర్‌భంజ్ జిల్లా రైరంగ్‌పుర్‌లో నిర్వహించిన 'వికాస్ రా ధారా ఒడిశా సారా' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాలకు సంబంధించిన సుమారు రూ.47,600 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన ప్రధాని మోదీ, తూర్పు భారత అభివృద్ధినే దేశ అభివృద్ధికి పునాదిగా కేంద్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకే పూర్వోదయ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన తూర్పు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు.




ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను అవకాశాలుగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, కొత్త పరిశ్రమలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా వంటి కార్యక్రమాల ద్వారా దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు.

### రాష్ట్రపతికి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రధాని. ఒడిశా కుమార్తెగా ప్రారంభమైన ఆమె ప్రయాణం దేశ అత్యున్నత పదవికి చేరుకుందని కొనియాడారు. రాష్ట్రపతి వ్యక్తిత్వం, సేవా భావం, అంకితభావం మయూర్‌భంజ్ మాత్రమే కాకుండా మొత్తం ఒడిశా గుర్తింపును మరింత బలోపేతం చేశాయని చెప్పారు. 'ఈ రోజు రాష్ట్రపతి జన్మదినం కావడం విశేషం. ఆమె స్వగ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం నాకు లభించింది. రాష్ట్రపతితో కలిసి పహాడ్‌పుర్ గ్రామాన్ని కూడా సందర్శించాను' అని మోదీ తెలిపారు.

### పహాడ్‌పుర్‌కు సోలార్ విలేజ్ గుర్తింపు

పహాడ్‌పుర్ గ్రామాన్ని త్వరితగతిన సోలార్ విలేజ్?గా అభివృద్ధి చేస్తామని ప్రధాని ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సౌర విద్యుత్ అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. కోణార్క్ సూర్యదేవాలయానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, పహాడ్‌పూర్ కూడా భవిష్యత్తులో సోలార్ విలేజ్?గా ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### గిరిజన యువతకు అవకాశాలు

గిరిజన సమాజ అభ్యున్నతి కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్య అంశమని ప్రధాని స్పష్టం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విద్యాసంస్థలు గిరిజన విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

### మయూర్‌భంజ్‌తో ప్రత్యేక అనుబంధం

మయూర్‌భంజ్ ప్రజలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ప్రధాని అన్నారు. ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలే తనను పదేపదే ఈ ప్రాంతానికి రప్పిస్తున్నాయని చెప్పారు. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

### పండుగల సందడిలో అభివృద్ధి వేడుక

ప్రస్తుతం ఒడిశా పండుగల సంబరాల్లో మునిగిపోయిందని ప్రధాని పేర్కొన్నారు. ఇటీవల గణ్ పర్బా ఉత్సవాలు ఘనంగా జరిగాయని, ఇప్పుడు జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని చెప్పారు. మయూర్‌భంజ్‌లో జరిగే బారిపద రథయాత్రపై కూడా ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఈ పండుగల వాతావరణంలోనే అభివృద్ధి, ప్రజాస్వామ్య ఉత్సవం కూడా కొనసాగుతోందని వ్యాఖ్యానించారు.

### రాష్ట్రపతి-ప్రధాని ప్రత్యేక పూజలు

కార్యక్రమానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి మయూర్‌భంజ్ జిల్లాలోని పహాడ్‌పూర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ గిరిజనుల పవిత్ర ఆరాధనా స్థలాలైన సంతాలి జాహిరా, హో జాహిరా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు. ఒడిశాలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, విద్య, శక్తి రంగాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. తూర్పు భారత అభివృద్ధే దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ఒడిశా ఆ మార్పుకు కేంద్రబిందువుగా మారుతోందని అన్నారు.

# 8వ పే కమిషన్ కీలక దశ పూర్తి..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం తన కార్యకలాపాలను వేగవంతం చేసింది. ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నుంచి వినతులు, మెమొరాండంలు స్వీకరించే ప్రక్రియ జూన్ 15వ తేదీతో ముగిసింది. ప్రస్తుతం ఈ డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించే పనిలో కమిషన్ నిమగ్నమైంది. తుది సిఫార్సులు చేసే ముందు ఈ డిమాండ్లన్నింటినీ కూలంకషంగా అధ్యయనం చేయనుంది.



2025 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిషన్‌కు, తన నివేదికను పూర్తి చేయడానికి దాదాపు 10 నెలల సమయం కేటాయించారు. ఈ సిఫార్సుల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 55 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్ల వేతనాలు, పెన్షన్లు, ఇతర అలవెన్సులలో మార్పులు జరగనున్నాయి. దీంతో కోటి మందికి పైగా ప్రజలు ఈ కమిషన్ సిఫార్సుల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

### ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లు ఇవే..

ఉద్యోగ సంఘాలు తమ మెమొరాండంలలో ప్రధానంగా కొన్ని కీలక అంశాలను ప్రస్తావించాయి. ముఖ్యంగా, జీతాల పెంపులో కీలకమైన ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని సంఘాలు 3.15 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను అమలు చేయాలని కోరుతున్నాయి. దీంతో పాటు కనీస మూల వేతనాన్ని భారీగా పెంచాలని కూడా విజ్ఞప్తి చేశాయి.

అంతేగాక ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ విధానం (ఎన్‌పీఎస్) స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలన్నది ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్‌గా ఉంది. వీటితో పాటు ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ), రిస్క్ పే, బోనస్‌లు, సెలవు ప్రయోజనాలు, ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను మెరుగుపరచాలని కోరాయి.

### ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌పైనే ఉత్కంఠ

వేతన సవరణలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అత్యంత కీలకం. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత మూల వేతనాన్ని కొత్త వేతన స్కేల్‌కు మార్చడానికి ఉపయోగించే గుణకాన్నే ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ అంటారు. ఈసారి ప్రభుత్వం 2.5 కంటే ఎక్కువ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను ప్రకటించవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే, ఉద్యోగ సంఘాలు మాత్రం 3.15 ఆశిస్తున్నాయి. దీనిపై కమిషన్ ఏ మేరకు సిఫార్సు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కమిషన్ ఢిల్లీ, లడఖ్, జమ్మూ కశ్మీర్, హైదరాబాద్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాలలో సంప్రదింపులు పూర్తి చేసింది. రానున్న రోజుల్లో జూలై వరకు లక్నో, భువనేశ్వర్, కోల్‌కతాలలో పర్యటించి ఉద్యోగ సంఘాలతో సమావేశం కానుంది. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం 2026 జనవరిలో కరవు భత్యం (డీఏ), కరవు ఉపశమనం (డీఆర్) 2 శాతం పెంచి, మొత్తం రేటును 60 శాతానికి చేర్చింది. తదుపరి డీఏ పెంపు ఈ ఏడాది మే, జూన్ నెలల ఏఐసీపీఐ-ఐడబ్ల్యూ గణాంకాలపై ఆధారపడి ఉంటుంది.

## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు

నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు నాగ్‌పూర్‌కు చెందిన ఓ విద్యార్థికి పొరపాటున అబుదాబిలోని పరీక్ష కేంద్రం కేటాయించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం జూదం ఆడటం మానుకోవాలి అంటూ ఆయన మండిపడ్డారు. ఈ ఘటన విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడికి నిదర్శనమని పేర్కొన్న రాహుల్, విద్యా వ్యవస్థ మరింత సున్నితంగా, బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'నాగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి నెలరోజులుగా నీట్ రీ-ఎగ్జామ్ కోసం సిద్ధమవుతున్నాడు. పరీక్షకు ఒక్కరోజు ముందు అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్నాడు. అందులో పరీక్ష కేంద్రం అబుదాబి ఉంది. ఆ విద్యార్థికి పాస్‌పోర్ట్ లేదు. కుటుంబానికి విదేశాలకు పంపే ఆర్థిక స్థోమత లేదు. అంత తక్కువ సమయంలో ప్రయాణ ఏర్పాట్లు కూడా అసాధ్యం. దీంతో అతడు రాత్రంతా ఏడుస్తూ గడిపాడు. పరీక్ష రాయనని కూడా చెప్పాడు. ఆ పరిస్థితిలో అభ్యర్థి ఎంత మానసిక ఒత్తిడిని ఎదుర్కొన్నాడో ఊహించగలమా?” అని రాహుల్ ప్రశ్నించారు.

### 'అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదు'

ఒక విద్యార్థి తన సొంత నగరంలో కూడా పరీక్ష కేంద్రం పొందలేని పరిస్థితి ఎలా వచ్చిందని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. అసలు ఇలాంటి పొరపాటు ఎలా జరిగిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ విద్యార్థి కూడా పరీక్ష కేంద్రానికి చేరుకోలేని పరిస్థితిని ఎదుర్కోకూడదని అన్నారు. కానీ వాస్తవానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహనాన్ని ఎన్?టీఏ పరీక్షిస్తోందని ఆయన విమర్శించారు. ఒక విద్యార్థికి స్వస్థలంలో కేంద్రం కేటాయించలేని వ్యవస్థ, విదేశీ కేంద్రాన్ని కేటాయించే స్థాయికి చేరితే అలాంటి వ్యవస్థకు పరీక్షలు నిర్వహించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని తాను ఇటీవల రాజస్థాన్‌లోని కోటాలో నిర్వహించిన విద్యార్థుల సమావేశంలో కూడా చెప్పానని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్నది విద్యా వ్యవస్థ కాదని, ఒక తరం యువత డబ్బు, సమయం, మానసిక ప్రశాంతతను దోచుకునే వ్యవస్థగా మారిందని ఆరోపించారు. నాగ్‌పుర్‌కు చెందిన అభ్యర్థికి పరీక్ష కేంద్రం అబుదాబిని కేటాయించింది. దీనిపై ఆ అభ్యర్థి ఎన్‌టీఏ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన ఎన్‌టీఏ సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు పేర్కొంది. సదరు అభ్యర్థికి నాగ్‌పుర్‌లోనే ఓ పరీక్షా కేంద్రాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది.

### దేశవ్యాప్తంగా పరీక్ష కేంద్రాల్లో మాక్ డ్రిల్

మరోవైపు నీట్ రీ-ఎగ్జామ్ సందర్భంగా శనివారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్?ను నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో సన్నద్ధతను పరిశీలించడంతోపాటు వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాత్రి 8 గంటల వరకు ఈ మాక్ డ్రిల్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 2.5 లక్షలకు పైగా భద్రతా సిబ్బందిని 5,000కు పైగా పరీక్ష కేంద్రాల వద్ద మోహరించారు. ఇదిలా ఉండగా ఎన్‌టీ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నీట్-యూజీ 2026 రీ- ఎగ్జామ్ ఆదివారం దేశవ్యాప్తంగా 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించనున్నారు. మొత్తం 22.79 లక్షలకుపైగా మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు అంచనా. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు పెన్-అండ్-పేపర్ విధానంలో జరగనుంది. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల మధ్య పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 1.30 గంటల తర్వాత ప్రవేశానికి అనుమతి ఉండదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఈ పరీక్ష సజావుగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన భద్రతతోపాటు పరిపాలనాపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## భారత్ ధర్మసత్రం కాదు

శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ ధర్మసత్రం కాదని, ఈ దేశం పౌరులకు మాత్రమే ఇక్కడ నివసించే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, వారిని వెళ్లగొడతామని హెచ్చరించారు. శనివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుని రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నిస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. “ఈ దేశం ధర్మసత్రం కాదని వారికి స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడ ఉంటారు. ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, దేశం నుంచి తరిమికొడతాం” అని ఆయన పేర్కొన్నారు.

## ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు..




పశ్చిమాసియాలో ఇటీవల చెలరేగిన సంక్షోభం, భారతదేశ ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) దిగుమతి స్వరూపాన్నే మార్చేసింది. సంప్రదాయంగా గల్ఫ్ దేశాలపైనే 90 శాతం ఆధారపడిన భారత్, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో అమెరికా, ఇరాన్ సహా ఇతర దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. ఈ వ్యూహాత్మక మార్పు సరఫరా భద్రతకు హామీ ఇచ్చినప్పటికీ, దేశీయంగా వినియోగం తగ్గడంతో పాటు ప్రభుత్వ రంగ చమురు సంస్థలపై భారీ ఆర్థిక భారం పడిందని క్రిసిల్ నివేదిక వెల్లడించింది. సంక్షోభం కారణంగా ఫిబ్రవరిలో కేవలం 8 శాతంగా ఉన్న అమెరికా నుంచి దిగుమతుల వాటా, ఏప్రిల్ నాటికి భారతదేశ మొత్తం ఎల్‌పీజీ దిగుమతుల్లో మూడో వంతుకు (దాదాపు 33శాతం) చేరింది. 2025 చివర్లో భారత్, అమెరికా మధ్య కుదిరిన 2.2 మిలియన్ టన్నుల వార్షిక సరఫరా ఒప్పందం ఇందుకు దోహదపడింది. ఈ ఒప్పందం మన దేశ వార్షిక దిగుమతి అవసరాల్లో 10 శాతాన్ని తీరుస్తుంది. చాలా కాలం తర్వాత ఇరాన్ నుంచి కూడా దిగుమతులు మొదలయ్యాయి. ఏప్రిల్‌లో ఇరాన్ వాటా 6 శాతంగా నమోదైంది. వీటితో పాటు అర్జెంటీనా, చిలీ, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి కూడా భారత్ ఎల్‌పీజీ కార్గోలను కొనుగోలు చేసింది. దిగుమతుల వైవిధ్యంతో సరఫరా భద్రత లభించినప్పటికీ, దీనికి దేశం భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. సుదూర ప్రాంతాల నుంచి దిగుమతుల కారణంగా రవాణా ఖర్చులు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో దేశీయంగా వినియోగంపై తీవ్ర ప్రభావం పడింది. ఫిబ్రవరిలో 3.2 మిలియన్ టన్నులుగా ఉన్న ఎల్‌పీజీ వినియోగం, ఏప్రిల్‌కు 2.47 మిలియన్ టన్నులకు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే మార్చి, ఏప్రిల్ నెలల్లో వినియోగం 13 శాతం చొప్పున తగ్గగా, మే నెలలో ఏకంగా 20శాతం క్షీణించింది. ధరల పెరుగుదల ప్రభావం వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులపై అత్యధికంగా పడింది. మార్కెట్ ఆధారిత ధరలు ఉండటంతో వారు వాడకాన్ని తగ్గించుకున్నారు. అయితే, గృహ వినియోగదారులకు ప్రభుత్వం పరిమితంగానే ధరలు పెంచడంతో వారి నుంచి డిమాండ్ నిలకడగానే ఉంది. సంక్షోభం కారణంగా భారత దిగుమతులకు ప్రామాణికమైన సౌదీ అరామ్కో కాంట్రాక్ట్ ధర ఫిబ్రవరి, జూన్ మధ్య 46 శాతం పెరిగింది. కానీ, దేశీయంగా ఢిల్లీలో 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధర సుమారు 10 శాతం పెరగగా, 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా 79 శాతం పైగా పెరిగింది. గృహ వినియోగదారులకు ఊరట కల్పించేందుకు ధరలను నియంత్రించడంతో ప్రభుత్వ రంగ చమురు సంస్థలు భారీ నష్టాలను చవిచూశాయి. క్రిసిల్ అంచనా ప్రకారం మే నెలలో ఒక్కో డొమెస్టిక్ సిలిండర్‌పై ప్రభుత్వ చమురు సంస్థలు రూ. 651 నష్టపోయాయి. ఈ లెక్కన మార్చి-మే మధ్య కాలంలో ఈ సంస్థలు భరించిన మొత్తం నష్టం సుమారు రూ. 22,000 కోట్లుగా ఉంది.

## గ్రిడ్ విప్లవం!

భారత్ -విద్యుత్ చరిత్రలో కీలకమైన మలుపు దగ్గరుంది. సౌర, పవన విద్యుత్ ఇప్పుడు దేశంలో అత్యంత చౌకైన విద్యుత్ వనరులు. 2025లో మాత్రమే 45 గిగావాట్ల పునర్వినియోగ విద్యుత్ సామర్థ్యం కొత్తగా జోడించబడింది. ఇది అమెరికాతో సమాన స్థాయి. బ్యాటరీ నిల్వ సాంకేతికత ధరలు కూడా ప్రపంచంలోనే అత్యల్ప స్థాయికి చేరడంతో, ప్రస్తుతం యూనిట్‌కు కేవలం 23.5 పైసల చొప్పున నిరంతర స్వచ్ఛ విద్యుత్ అందించే పరిస్థితి నెలకొన్నది. సాంకేతికత సిద్ధంగా ఉన్నది. ధరలు అనుకూలంగా ఉన్నాయి. కానీ ఈ చిత్రంలో కనిపించే లోపం గ్రిడ్!

ప్రస్తుతం 50 గిగావాట్లకు పైగా పునర్వినియోగ విద్యుత్ ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయి. కానీ గ్రిడ్ కనెక్షన్ లేక నిలిచిపోయాయి. ఒక విద్యుత్ ప్రాజెక్టు పూర్తి కావడానికి 12 నుండి 18 నెలలు చాలు. కానీ ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మించడానికి మూడు నుండి ఐదేళ్లు పడుతుంది. భూసేకరణ సమస్యలు, బహుళ శాఖల అనుమతులు, కొత్త కారిడార్లపై ఆంక్షలు.. ఇవన్నీ ట్రాన్స్‌మిషన్ నిర్మాణాన్ని నత్తనడక సాగిస్తున్నాయి. భారత్‌కు ఇప్పుడు సుమారు 250 గిగావాట్ల పునర్వినియోగ విద్యుత్ ఉంది. 100 గిగావాట్లు నిర్మాణంలో ఉన్నాయి. 2050నాటికి పెరిగే విద్యుత్ అవసరాలు, పరిశ్రమలు మరియు రవాణా రంగాల విద్యుదీకరణను తట్టుకోవడానికి సుమారు 2,000 గిగావాట్లు అవసరం. ఇది ప్రపంచంలోనే అత్యంత భారీ ట్రాన్స్‌మిషన్ నిర్మాణ కార్యక్రమాల్లో ఒకటిగా నిలుస్తుంది. కానీ కేవలం కొత్త తీగలు వేయడం సరిపోతుందా? అనే ప్రశ్నకు జవాబు స్పష్టంగా లేదు. కొత్త తీగలు తప్పనిసరిగా వేయాల్సిందే. కానీ అదే సమయంలో ఉన్న వ్యవస్థను తెలివిగా వాడుకోవడం అంతే అవసరం. నేడు భారత్ వద్ద ఉన్న గ్రిడ్ వ్యవస్థలో దాగి ఉన్న అపార సామర్థ్యాన్ని వెలికితీస్తే, కొత్త భూమి సేకరణ లేకుండా, కనీస అనుమతులతో వెయ్యి గిగావాట్ల అదనపు శక్తి అందుబాటులోకి తేవచ్చున్నది నిపుణుల మాట. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడమే నేటి అత్యవసర అవసరం.


ఉన్న గ్రిడ్‌లో దాగున్న సామర్థ్యాన్ని వెలికితీయడానికి నాలుగు ప్రధాన మార్గాలున్నాయి. మొదటిది -నిల్వ సామర్థ్యంతో ఒకే తీగనుండి ఎక్కువ పని తీసుకోవడం. నేడు సౌర విద్యుత్ ప్రాజెక్టులు తమ ట్రాన్స్‌మిషన్ కనెక్షన్‌ను కేవలం 25 శాతం మాత్రమే వాడుకుంటున్నాయి. పగలు మాత్రమే సౌర విద్యుత్ ప్రవహిస్తుంది. రాత్రి, సాయంత్రపు గంటల్లో అదే తీగ నిష్ప్రయోజనంగా పడి ఉంటున్నది. అదేచోట బ్యాటరీ నిల్వ వ్యవస్థలు ఏర్పాటు చేస్తే, పగటి విద్యుత్‌ను రాత్రి, సాయంత్రం అందించవచ్చు. తీగ వినియోగం రెండు మూడు రెట్లు పెరుగుతుంది. కొత్త కారిడార్ అవసరమే లేదు. ఈ ఒక్క చర్యవల్లనే 400 గిగావాట్ల అదనపు సామర్థ్యం అందుబాటులోకి రావడం సాధ్యమవుతుంది.

రెండొవది -బొగ్గు విద్యుత్కేంద్రాల తీగలను స్వచ్ఛ విద్యుత్‌కు వాడుకోవడం. దేశంలో సుమారు 100 గిగావాట్ల సామర్థ్యం కలిగిన పాత, అధిక ఖర్చయ్యే బొగ్గు విద్యుత్కేంద్రాలు చాలా కాలంగా తక్కువ ఉత్పత్తిలో నడుస్తున్నాయి. కానీ వాటికి విలువైన గ్రిడ్ కనెక్షన్లు ఉన్నాయి. అవి వట్టిగా పడి ఉన్నాయి. ఆ కేంద్రాల సమీపంలో సౌర లేదా పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే, బొగ్గు కేంద్రాలు పూర్తి సామర్థ్యంలో పని చేయనప్పుడు ఆ తీగల ద్వారా స్వచ్ఛ విద్యుత్ ప్రవహించవచ్చు. డెవలపర్లకు అరుదైన గ్రిడ్ కనెక్షన్ దొరుకుతుంది. బొగ్గు కేంద్రాల యజమానులకు పడి ఉన్న ఆస్తుల నుండి ఆదాయం వస్తుంది. రెండు వైపులా లాభమే. ఈ మార్గంలో మరో 100 గిగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి తెచ్చే అవకాశముంది. మూడవది -ఉన్న సబ్‌స్టేషన్లను మరింతగా ఉపయోగించుకోవడం. దేశంలోని అనేక ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్లకు కొత్త పునర్వినియోగ ప్రాజెక్టులను నేరుగా అనుసంధానించే సామర్థ్యముంది. వాటిని బ్యాటరీ నిల్వతో అనుసంధానిస్తే పీక్ డిమాండ్ సమయంలో విద్యుత్ సరఫరా సులభమవుతుంది, గ్రిడ్ నిర్వహణ మెరుగుపడుతుంది. ఈ విధంగా మరో 100 గిగావాట్ల అదనపు శక్తి అందుబాటులో ఉంటుంది. నాలుగవది -ఆధునిక తీగలతో రెట్టింపు సామర్థ్యం. నేటి భారత గ్రిడ్‌లో చాలా భాగం పాత తీగలతో నడుస్తున్నది. అవి వేడిమికి వంగిపోతాయి, విద్యుత్ ప్రవాహాన్ని పరిమితం చేస్తాయి. వీటిస్థానంలో అధిక ఉష్ణోగ్రతలను తట్టుకుని నిటారుగా ఉండే ఆధునిక తీగలు అమర్చగలిగితే.. అదే స్తంభాలపై, అదే హక్కు భూమిలో విద్యుత్ ప్రసార సామర్థ్యం రెట్టింపవుతుంది. అదనపు భూమి అక్కరలేదు, అదనపు స్తంభాలూ అవసరం లేదు. ఈ పునర్నిర్మాణం పైన చెప్పిన మూడు అవకాశాల సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తుంది. మొత్తం వెయ్యి గిగావాట్ల అదనపు సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది. ఇవన్నీ నెలల వ్యవధిలో అమలు చేయగలిగేవే, ఏళ్లపాటు వేచి చూడాల్సిన పని లేదు. ఇవన్నీ నిజంగా అమలు కావాలంటే విధాన మార్పులు అనివార్యం.

## సంపాదకీయం

భారత్‌కు నిజంగా అనుకూలతలు ఉన్నాయి. అమెరికా మరియు యూరప్‌లో ఎదురవుతున్న అతిపెద్ద సమస్య ఏమిటంటే చౌక పునర్వినియోగ విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానించలేకపోవడమే. ఆ దేశాలు నేడు పడుతున్న తప్పటడుగులను చూసి భారత్ ముందే జాగ్రత్తపడే అవకాశం ఉన్నది. దేశంలో ఒకే జాతీయ గ్రిడ్ ఉన్నది, అనేక అభివృద్ధి చెందిన దేశాలకంటే వేగంగా ట్రాన్స్‌మిషన్ నిర్మించిన అనుభవం ఉన్నది. ఇవి మనకున్న బలాలు.

ఉక్కు, అల్యూమినియం, సిమెంట్, డేటా సెంటర్లు, రసాయన పరిశ్రమలు ఇవన్నీ ఇప్పుడు నిరంతర నమ్మకమైన విద్యుత్‌ను అంచనా వేయగలిగే ధరలకు డిమాండ్ చేస్తున్నాయి. ఆ డిమాండ్‌కు స్పందించే సామర్థ్యం భారత్‌కు ఉన్నది, కానీ గ్రిడ్‌ను తెలివిగా నిర్మించాలి. ప్రతి కొత్త తీగ ఆధునిక తీగలతో, నిల్వ వ్యవస్థతో జతగా నిర్మించగలిగితే, ఒక్కో కిలోమీటర్ నాలుగైదు రెట్ల స్వచ్ఛ విద్యుత్‌ను మోయగలదు. ముందుకు వెళ్లే మార్గం స్పష్టంగా ఉన్నది. భారత్‌కు సాధ్యమైనంత ఎక్కువ ట్రాన్స్‌మిషన్ నిర్మించడం, ఉన్న ప్రతి తీగ నుండి గరిష్ట ప్రయోజనం పొందడం. గ్రిడ్ ఇప్పుడు కేవలం నేపథ్య మౌలిక సదుపాయం కాదు, అది భారత్ భవిష్యత్తు వృద్ధికి ఇంజన్. తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదకత కలిగిన ఆర్థిక వ్యవస్థ నిర్మించాలంటే గ్రిడ్ విప్లవం తప్పనిసరి. ఆ విప్లవానికి సాంకేతికత సిద్ధంగా ఉన్నది. అవకాశాలు అందుబాటులో ఉన్నాయి, తక్షణం కావలసింది రాజకీయ సంకల్పం మరియు విధాన చొరవ మాత్రమే!!



## వొంటికి యోగా మంచిదేగా..!?

శారీరక, మానసిక ఉల్లాసానికి భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుతమైన కానుక యోగా. ఏటా జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారు. సంస్కృత మూలపదం 'యుజ్' నుండి యోగా అనే పదం పుట్టింది. దీని అర్థం 'కలపడం' లేదా 'ఏకం చేయడం'. శరీరం-మనస్సు, ఆలోచన-ఆచరణ, నియంత్రణ-తృప్తి, మానవుడు-ప్రకృతి మధ్య సామరస్యాన్ని సాధించడమే యోగా ముఖ్య ఉద్దేశం. సంపూర్ణ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు ఇదొక చక్కని మార్గం.

ఈ ఏడాది థీమ్ ఇదే

2026 అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే థీమ్‌ను ఖరారు చేశారు. పెరుగుతున్న వయసులోనూ ఉత్సాహాన్ని, రోగనిరోధక శక్తిని, స్వావలంబనను పెంపొందించడంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ థీమ్ వివరిస్తుంది. వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో, సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో యోగా పాత్రను ఇది నొక్కి చెబుతుంది.

"ప్రస్తుత కాలంలో ఈ థీమ్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంది. మనుషుల సగటు జీవితకాలం పెరుగుతున్న తరుణంలో, వృద్ధాప్యాన్ని ఆరోగ్యంగా, హుందాగా ఎలా ఆహ్వానించాలో తెలుసుకోవడం చాలా అవసరం. మన ప్రాచీన భారతదేశంలో మునులు, యోగులు యోగా శక్తి, ఆధ్యాత్మిక క్రమశిక్షణ ద్వారా సుదీర్ఘ కాలంపాటు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించారు," అని కేంద్ర ఆయుష్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావ్ జాదవ్ ఈ థీమ్ ప్రాధాన్యతను వివరించారు.

యోగా దినోత్సవ చరిత్ర, ప్రాధాన్యత

ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014 సెప్టెంబర్‌లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 69వ సమావేశంలో మొదటిసారిగా తీసుకువచ్చారు.

"యోగా అనేది మన ప్రాచీన సంప్రదాయం అందించిన అమూల్యమైన కానుక. ఇది మనస్సు, శరీరం, ఆలోచన, ఆచరణల కలయిక. సంపూర్ణ ఆరోగ్యానికి, శ్రేయస్సుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు; మనతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వాన్ని కనుగొనే మార్గం" అని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పీఎం మోదీ ప్రసంగించారు.

ఈ ప్రతిపాదనకు ప్రపంచ దేశాల నుండి భారీ మద్దతు లభించింది. దాంతో ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. మొదటి యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ఘనంగా నిర్వహించారు.

ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది

ఈ దినోత్సవం యోగా విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పడమే కాకుండా.. శరీరం, మనస్సు, ఆత్మకు అది చేకూర్చే ప్రయోజనాలను వివరిస్తుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరానికి ఫ్లెక్సిబిలిటీ, బలం చేకూరుతాయి. మానసిక ప్రశాంతత లభించడంతో పాటు ఒత్తిడి మేనేజ్‌మెంట్ సులువవుతుంది. ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకునేలా ప్రోత్సహించడం, ఆధునిక జీవనశైలి వల్ల వచ్చే జబ్బులపై అవగాహన పెంచడమే ఈ యోగా డే ముఖ్య ఉద్దేశం!

# విశ్వాసమే.. అసలు బలం!



ఫ్రాన్స్ ఎవియాన్ నగరంలో జరిగిన జీ7 సదస్సు ప్రపంచ దౌత్యానికి ముఖ్యమైన వేదిక. సమావేశంలో అందరి దృష్టినీ ఆకర్షించిన క్షణమేదైనా ఉందంటే.. అది మోదీ-ట్రంప్ కౌగిలింత లేకపోవడం కాదు, ట్రంప్ ఎప్పటిలాగా వర్షించిన పొగడ్తలూ కాదు. భేటీకి ముందు మోదీ పలికిన ఒక్క వాక్యం: "ప్రపంచం వనరుల కొరతవల్ల కాదు.. విశ్వాసపు కొరతవల్ల నష్టపోతున్నది". ఇది సాధారణ మాటలా అనిపించినా.. నేటి అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా లోతైన అర్థం దాగుంది. ప్రపంచ వాతావరణం ఎంత వేగంగా మారుతున్నదో ఒక్కసారి చూద్దాం. పశ్చిమాసియాలో యుద్ధాలు, కొట్లాటలు ఆగట్లేదు. ఇరాన్-అమెరికా వివాదం తగ్గుముఖం పట్టడంతో ఆ ప్రాంతంలో శక్తుల సమతుల్యత ఎలా ఉంటుందో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యూరప్ అంటే ఒకప్పుడు ప్రపంచ రాజకీయాల కేంద్రం. ఇప్పుడంత సీన్ లేదు. మరోపక్క చైనా మాటల్లో కాదు, నిశ్శబ్దంగా తన ప్రాబల్యాన్ని పెంచుకుంటోంది. ట్రంప్ అమెరికా మాత్రం మిత్రదేశాలకు అర్థంకాని కొత్త భాష మాట్లాడుతోంది. "నీకేం లాభం, నాకేం లాభం" అనే బేరసారాల భాష అది. ఇదే సమయంలో భారత్ స్థిరంగా, నమ్మకంగా ఉండటమే తన బలమని చూపిస్తోంది. ఈ తేడాయే రేపటి రోజున ముఖ్యమైనదిగా మారనున్నది.

ట్రంప్ మాటలు, వేషభాషలే పెద్ద కథనాలయ్యాయి. ఆయన మోదీని "గొప్ప నెగోషియేటర్", "కిల్లర్" అని పిలవడం ట్రంప్ శైలికి తగ్గట్టే ఉన్నది. ఆయన ఎప్పుడూ పొగడ్తలను రాజకీయ ఆయుధంగా వాడతారు. కానీ నిజమైన ప్రశ్న ఏమిటంటే -ట్రంప్ ఏం చెప్పారనేది కాదు, భారత్ ఏమి సాధించింది అనేది! వాణిజ్య చర్చలు ఇంకా ముగియలేదు. వీసా సమస్యలు పరిష్కారం కాలేదు. పాకిస్థాన్ విషయంలో భేదాభిప్రాయాలు అలాగే ఉన్నాయి. పశ్చిమాసియా అనిశ్చితి తొలగలేదు. చప్పట్లు కొట్టడం వేరు, ఫలితాలు తీసుకురావడం వేరు. దౌత్యాన్ని ఫలితాలతోనే కొలవాలి!


ఈ భేటీలో ఇద్దరు నేతల మధ్య తేడా వేషంలో మాత్రమే కాదు, ఆలోచనలో కూడా. ట్రంప్ దృష్టిలో ప్రతి సంబంధమూ ఒక లావాదేవీ. "నువ్వు నాకేం ఇస్తావు, నేను నీకేం ఇస్తాను" అనే లెక్క. ఇందుకు భిన్నంగా మోదీ మాటలు వేరే దిశలో సాగాయి. విశ్వాసం గురించి ఆయన మాట్లాడడం ఆకస్మికం కాదు. నేడు అనేక దేశాలు అదే ఆందోళనలో ఉన్నాయి. యుద్ధాలు పెరుగుతున్నాయి, వ్యాపారం ఆయుధంగా వాడుతున్నారు, ఆంక్షలు రాజకీయ పావులుగా మారాయి, స్నేహాలు పదేపదే పరీక్షకు నిలబడుతున్నాయి. ఇంత అస్థిరమైన ప్రపంచంలో.. "ఈ దేశం మాటపై నమ్మకంగా ఉండవచ్చు" అనే భావన స్వయంగా ఒక పెద్ద బలమైపోయింది. పశ్చిమాసియా ఘటనల్లో మరణించిన భారతీయ నావికుల విషయంలో భారత్ వ్యవహరించిన తీరు ఈ పరిపక్వతను చాటింది. పౌరుల భద్రత, ముఖ్యంగా సముద్రంలో పని చేసే నావికుల రక్షణ విషయంలో ప్రధాని తన ఆందోళన తెలిపారు. కానీ ఎవరిపైనా నేరుగా నింద మోపలేదు. కొందరికి ఇది చాలా మెతకగా అనిపించవచ్చు. కానీ ఇది వాస్తవానికి పరిపక్వమైన దౌత్యానికి నిదర్శనం. మాటలతో కాకుండా, తెలివిగా వ్యవహరించడం.

ఇండో-పసిఫిక్ అనే భావన గురించి ఇప్పుడు చాలా చర్చ జరుగుతున్నది. అమెరికా తన ఇండో-పసిఫిక్ కమాండ్ పేరు మార్చడంతో "ఆ భావన పోయిందా?" అనే ప్రశ్న వినిపిస్తున్నది. కానీ ఇది అంత సులభంగా తేల్చేయదగిన విషయం కాదు. ఇండో-పసిఫిక్ అంటే కేవలం ఒక మాట కాదు, అది హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలు ఒకే వ్యూహాత్మక ప్రాంతంగా ముడిపడ్డాయని, చైనా సముద్రాలపై తన పట్టు పెంచుకుంటున్నదని, సముద్ర మార్గాలు చాలా కీలకమైనవని, ఆ విస్తారమైన ప్రాంతంలో భారత్ పాత్ర పెరుగుతున్నదని గుర్తించడం. తాజా ఘటనలు చూపించింది.. ఆ భావన తప్పు అని కాదు, దాన్నే ప్రధాన ఆధారంగా చేసుకుని భారత్-అమెరికా సంబంధాలు నడపడం పూర్తి కాదు అని. ఇది ఒక సరిదిద్దుకోవడం మాత్రమే, అది తప్పు కాదు, అవసరమైన పరిణతి.

చైనా అంశం భారత్-అమెరికాలను దగ్గరకు తీసుకొచ్చింది అనేది నిజమే. కానీ "చైనా అంటే ఇద్దరికీ భయమే కదా. అందుకే మన మధ్య అన్ని విషయాల్లో అభిప్రాయ సమన్వయం ఉంటుంది" అని భావించడం అమాయకత్వంగా నిరూపితమైంది. వ్యాపారం, సాంకేతికత, పాకిస్థాన్, ఇరాన్, రష్యా, వలసలు.. ఈ విషయాల్లో రెండు దేశాల అభిప్రాయాలు ఎప్పుడూ కలవలేదు. అవి పెద్ద అంశం వెనుక దాగున్నాయంతే. ఇప్పుడు జరుగుతున్నది ఒక అంతం కాదు, సవరణ. ఇది రెండు దేశాలూ ఎక్కడ నిజంగా కలుస్తాయో, ఎక్కడ కలవరో స్పష్టంగా అర్థం చేసుకునే అవకాశం. అమెరికన్ విధాన నిర్ణేతల ఆలోచనలో కూడా మార్పు వస్తున్నది.

రాయిసీనా డైలాగ్‌లో అమెరికా ఉప విదేశాంగ మంత్రి క్రిస్టోఫర్ లండావ్ మాటలు, పీటర్ థీల్ వంటి ప్రభావశాలి వ్యాఖ్యలు ఇప్పుడు భిన్నంగా వినిపిస్తున్నాయి. అమెరికా తన సాంకేతిక, ఆర్థిక ఆధిక్యత కాపాడుకోవడంపై దృష్టి పెడుతున్నది. దేశాలను "వీళ్లతో ఏం ప్రయోజనం?" అనే కోణంలో చూస్తున్నది. భారత్ కూడా ఆ పరీక్షకు నిలబడాల్సిందే. వాషింగ్టన్ అడిగే ప్రశ్నలు ఇప్పుడు నేరుగా ఉన్నాయి: భారత్ నమ్మకమైన తయారీ కేంద్రంగా మారగలదా? సాంకేతిక రంగంలో నిజమైన భాగస్వామిగా నిలవగలదా? వస్తువుల సరఫరా వ్యవస్థ స్థిరంగా నిలపడానికి తోడ్పడగలదా? కేవలం "మేం చేయగలం" అని చెప్పడం కాదు, నిజంగా చేసి చూపించగలదా?

ఈ ప్రశ్నలు సహేతుకమైనవే. కానీ ఇవి అమెరికా అడిగే ప్రశ్నలు మాత్రమే కాదు, భారత్ తనకు తానే వేసుకోవాల్సిన ప్రశ్నలు కూడా. నేటి భారతీయ చర్చల్లో ఒక విచిత్రం కనిపిస్తోంది. మనం మహాశక్తిగా ఎదుగుతున్నామని చెప్పుకుంటూ, బయటి వాళ్లు మనల్ని ఎలా చూస్తున్నారోననే విషయంలో సున్నితంగా ఉంటున్నాం. నిజంగా ఎదిగిన దేశానికి అలాంటి ఆందోళన ఉండదు. భారత్ పరిమాణం, చరిత్ర, ఆకాంక్షల రీత్యా మనకు అందరి అభినందనల అవసరం లేదు. ట్రంప్ పొగిడారా? పొగడలేదా? అనేది అసలు ప్రశ్నే కాదు. అసలు పరీక్ష -ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు భారత్ మాట పరిగణనలోకి తీసుకోబడుతున్నదా?.. జరగబోయే పరిణామాలను రూపొందించే శక్తి భారత్‌వద్ద ఉన్నదా? ఈ కోణంలో చూస్తే, మోదీ-ట్రంప్ భేటీ ఏం సాధించింది అనే దానికంటే, ఏం వెలికితెచ్చింది అనేది చాలా ముఖ్యం. భారత్-అమెరికా సంబంధం ముఖ్యమైనదే. వ్యూహాత్మక కారణాలు ఇప్పటికీ బలంగా ఉన్నాయి. కానీ "అన్నీ సవ్యంగా ఉన్నాయి" అని తేలిగ్గా భావించే రోజులు పోతున్నాయి. రెండు దేశాలూ ఇప్పుడు మరింత పరిపక్వమైన, మరింత నిజాయితీగా లెక్కలు చూసుకునే దశలోకి అడుగుపెడుతున్నాయి. ఇది ఆందోళన కాదు, వాస్తవికత. దీర్ఘకాలంలో ఇది మరింత నమ్మకమైన సంబంధానికి దారి తీయవచ్చు. మాటల మీద కాదు, ఇద్దరికీ నిజంగా లాభకరమైన విషయాల మీద నిర్మితమైన సంబంధం. అలాంటి ప్రపంచంలో విశ్వాసం ఇంకా విలువైనదే. కానీ విశ్వాసం కేవలం మాటలతో నిలబడదు, సామర్థ్యంతో నిరూపితమవుతుంది. అంతర్జాతీయ రాజకీయాల్లో నమ్మకం సంపాదించాలంటే బలం చూపించాలి. ఆ బలమే అసలైన దౌత్యానికి పునాది!! ■



అలలు ఎంత బలంగా తాకినా బండరాయి కదలదు. అది అరిగి మెత్తబడి, చివరకు నీరే దానిని నునుపు చేస్తుంది. అదే విధంగా, ఎదుటివారు ఆవేశంతో మాట్లాడినప్పుడు ప్రశాంతంగా ఉండే మనిషి, వాదనతో కాదు.. తన నిబ్బరంతో గెలుస్తాడు. మాటలు తగ్గించి బాగా వినడం నేర్చుకున్నవాడికి, తన మాట అందరూ వినే రోజొకటి వస్తుంది. ఆత్మవిశ్వాసంతో వేసే ప్రతి అడుగూ, నోటి మాటకంటే బలంగా మాట్లాడుతుంది. వాదనలు మనసులను మార్చలేవు. కానీ నీవు సాధించిన ఫలితాలు, నిన్ను తక్కువ అంచనా వేసిన వారే నిన్ను గౌరవించేలా చేస్తాయి.

-మహాదేవ

వింతల్లో వింతలు

## 66 ఏళ్ల నూనె -రహస్యమైన రుచి!



జపాన్‌లోని షిజువోకా ప్రిఫెక్చర్‌లో ఉన్న వకాటోరి హోటల్‌కు జపాన్ ఫ్రైడ్ చికెన్ గ్రాండ్ ప్రిక్స్‌లో గోల్డ్ మెడల్ దక్కింది. విజయరహస్యం అడిగితే మూడోతరం యజమాని యొషిహిరో త్సుచియా చెప్పిన సమాధానం అందరినీ ఆశ్చర్యపరిచింది. 1960 నుంచి ఒక్కసారి కూడా నూనె మార్చలేదు. అయితే, నిజానికి ప్రతి రాత్రి నూనె వడకట్టి శుభ్రం చేస్తారు. పాత నూనెను పూర్తిగా పారేయకుండా కొంచెం ఉంచి, అందులో కొత్త నూనె కలుపుతారు. ఆ "పాత నూనె అణువులే" చికెన్‌కు సంక్లిష్టమైన సువాసన, అనన్య రుచి ఇస్తాయని వారి నమ్మకం. సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తినా, నిపుణులు మాత్రం పదేపదే వేయించడంవల్ల హానికర పదార్థాలు చేరతాయని హెచ్చరిస్తున్నారు. అయినా ఆ రుచి మాత్రం ఇంతవరకూ అపజయం ఎరుగలేదు!

# అసలు సవాలు ఇప్పుడు

## మహిళల టీ20 ప్రపంచకప్

## దక్షిణాఫ్రికాతో భారత్ పోరు నేడు

## రాత్రి 7 నుంచి



మాంచెస్టర్: మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టుకు అసలు సవాలు ఇప్పుడే మొదలు కాబోతోంది. గ్రూప్-1 తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను, తర్వాతి పోరులో నెదర్లాండ్స్‌ను అలవోకగా ఓడించిన హర్మన్‌ప్రీత్ సేనకు.. ఆదివారం దక్షిణాఫ్రికా రూపంలో కఠిన ప్రత్యర్థి ఎదురు కాబోతోంది. తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడినప్పటికీ.. తర్వాత పాక్‌పై ఘనవిజయంతో సఫారీ జట్టు పుంజుకుంది. టోర్నీలో అత్యంత బలమైన జట్లలో అది ఒకటి. రెండు నెలల కిందట ఆ జట్టుతో టీ20 సిరీస్‌లో భారత్ 1-4తో ఓటమి పాలవడం గమనార్హం. కాబట్టి ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేనకు అంత తేలిగ్గా ఉండకపోవచ్చు. ఆరు జట్లు ఉన్న గ్రూప్ నుంచి సెమీస్‌కు వెళ్లేది రెండే. గ్రూప్-1లో ఆస్ట్రేలియా రూపంలో మరో కఠిన ప్రత్యర్థి ఉన్న నేపథ్యంలో భారత్ ముందంజ వేయాలంటే దక్షిణాఫ్రికాను ఓడించి తీరాల్సిందే. భీకరంగా కనిపిస్తున్న ఆస్ట్రేలియా ముందంజ వేయడం ఖాయమన్నది విశ్లేషకుల అంచనా. కాబట్టి భారత్, దక్షిణాఫ్రికా పోరులో గెలిచిన జట్టే రెండో సెమీస్ బెర్తును చేజిక్కించుకుంటుందని భావిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ఓడితే.. తర్వాత ఆస్ట్రేలియాపై గెలిచి తీరాల్సిన పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆదివారం భారత అమ్మాయిలు చెలరేగాల్సిందే. ఓపెనర్లు స్మృతి మంధాన, షెఫాలి వర్మ ఫామ్‌లో ఉండడం జట్టుకు కలిసొచ్చే అంశం. జెమీమా, హర్మన్‌ప్రీత్ జోరందుకోవాల్సి ఉంది. రిచా ఘోష్ ఫినిషర్ పాత్రను సమర్థంగా పోషిస్తోంది. బౌలింగ్‌లో స్పిన్నర్లు దీప్తి, శ్రీ చరణి సూపర్ ఫామ్‌లో ఉన్నారు. పేస్‌లో భారత్ మెరుగుపడాల్సి ఉంది. దక్షిణాఫ్రికా జట్టుకు కెప్టెన్ లారా వోల్వార్ట్ అతి పెద్ద బలం. ఆమె నుంచి భారత బౌలర్లకు సవాలు తప్పదు. ఇంకా తజ్మిన్ బ్రిట్స్, లుజ్, నదైన్ డిక్లెర్క్, డెర్క్‌సెన్ ఆ జట్టు బ్యాటింగ్ బలంగా ఉంది.

# మెరుపులు వచ్చేశాయ్

## నేటి నుంచే టీజీ20 లీగ్

## ఉప్పల్ స్టేడియంలో 22 రోజుల సంబరం

## తొలి పోరులో పాలమూరుతో ఖమ్మం ఢీ



**ఐపీఎల్ అయిపోయింది.. మెరుపులకు తెరపడిందని క్రికెట్ అభిమానులు నిరాశచెందాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ క్రికెట్ సంఘం కొత్తగా మొదలుపెట్టిన టీజీ20 లీగ్‌లో యువ క్రికెటర్ల విన్యాసాలను చూసేందుకు సిద్ధం అయిపోవాల్సిందే. ఆదివారమే ఈ లీగ్ ఆరంభం కాబోతోంది. 22 రోజుల పాటు ఉప్పల్ స్టేడియంలో 32 మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులను అలరించబోతున్నాయి. మరి ఎనిమిది కొత్త జట్ల పోరులో అంతిమ విజేత ఎవరో?**

తెలంగాణలో యువ క్రికెటర్ల ప్రతిభకు వెలుగులోకి తీసుకురావడం.. వారిని ఐపీఎల్, టీమ్‌ఇండియా వైపు నడిపించడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఆరంభించిన టీజీ20 లీగ్ తొలి సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం ప్రారంభోత్సవం అనంతరం 7.15కి పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ మధ్య తొలి మ్యాచ్ మొదలవుతుంది. లీగ్‌లో జరిగే 32 మ్యాచ్‌లకూ ఉప్పల్ స్టేడియమే ఆతిథ్యం ఇవ్వబోతోంది. సగం మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.15కి మొదలవుతాయి. మిగతా సగం 7.15 నుంచి జరుగుతాయి. హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ సహా టోర్నీలో మొత్తం 8 జట్లు బరిలో ఉండగా.. లీగ్ దశలో ప్రతి జట్టూ మిగతా ఏడు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్-4 జట్లు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. జులై 7న లీగ్ దశ ముగుస్తుంది. 9న ప్లేఆఫ్స్ మొదలవుతాయి. జులై 12న ఫైనల్ నిర్వహిస్తారు.

**టీజీ20 జట్ల కెప్టెన్లు**

ఇక్కడ మెరిస్తే..: టీమ్‌ఇండియాకు ఐపీఎల్ ఎలా దగ్గర దారిగా మారిందో తెలిసిందే. 19 ఏళ్ల నుంచి ఎంతోమంది ప్రతిభావంతులను భారత క్రికెట్‌కు అందిస్తూ వస్తోంది ఆ లీగ్. అయితే ఆ లీగ్‌లో అడుగు పెట్టడానికి.. రాష్ట్ర క్రికెట్ సంఘాలు నిర్వహించే స్థానిక లీగ్‌లు ఒక మార్గంగా ఉపయోగపడుతున్నాయి. దక్షిణాదిన కర్ణాటక, తమిళనాడు, కేరళ ఎప్పట్నుంచో లీగ్‌లు నిర్వహిస్తుండగా.. ఏపీలోనూ కొన్నేళ్ల ముందు లీగ్ శ్రీకారం చుట్టుకుంది. ఈ లీగ్‌ల్లో సత్తా చాటుకుని రాష్ట్ర జట్లలో, అలాగే ఐపీఎల్‌లో అవకాశం దక్కించుకున్న ఆటగాళ్లు ఎందరో. తెలంగాణలో మాత్రం ఆలస్యంగా, ఇప్పుడే లీగ్ మొదలైంది. ఇక్కడ సత్తా చాటే కుర్రాళ్లపై ఐపీఎల్ ఫ్రాంఛైజీలు కచ్చితంగా ఓ కన్నేస్తాయనడంలో సందేహం లేదు. ఈ లీగ్‌లో మెరిస్తే వివిధ స్థాయిల్లో హైదరాబాద్‌కు ఆడే అవకాశం కూడా రావచ్చు. మరి ఈ అవకాశాన్ని కుర్రాళ్లు ఎలా ఉపయోగించుకుంటారన్నది ఆసక్తికరం. 8 జట్ల నుంచి 160 మంది కుర్రాళ్లు లీగ్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రసారమవుతాయి.

**ఆరంభ వేడుకల్లో లక్ష్మణ్, విజయ్, తమన్..**

ఆదివారం తొలి మ్యాచ్‌కు ముందు ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరంభ వేడుకలు జరగనున్నాయి. సాయంత్రం 5:30కి సంగీత దర్శకుడు తమన్ తన ప్రదర్శనతో అలరించనున్నాడు. తర్వాత లేజర్ షో, క్రాకర్స్ షో ఉంటాయి. ఆపై ఎనిమిది జట్ల ఆటగాళ్లు మైదానంలోకి వచ్చాక.. టీజీ20 ట్రోఫీని ఆవిష్కరిస్తారు. టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్, టీజీ20 బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ క్రికెట్ ఆడి టోర్నీని ప్రారంభించనున్నారు.

**వాళ్ల సంగతేంటి..**

ఆటగాళ్ల వేలంలో టీమ్‌ఇండియా ఆటగాడు తిలక్ వర్మను మెదక్ ఫాల్కన్స్ అత్యధికంగా రూ.33 లక్షలకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం భారత్ 'ఎ' జట్టుకు సారథిగా ఉన్న అతడు ఈ టోర్నీ ఆడటంపై స్పష్టత లేదు. కానీ భారత జట్టుకు ఆడుతున్న మరో ఆటగాడు, హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (రూ.14 లక్షలు, వరంగల్ వారియర్స్) మాత్రం ఈనెల 26 నుంచి అందుబాటులో ఉంటాడని ఆ జట్టు యాజమాన్యం తెలిపింది.

# కాక్ టెయిల్2 'అల్లీ' లుక్‌లో కృతి సనన్ రచ్చ.. ఎమోషనల్ పోస్ట్ వైరల్!

బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ నటించిన క్రేజీ రోమాంటిక్ కామెడీ డ్రామా 'కాక్ టెయిల్ 2' జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమాలో ఆమె 'అల్లీ' అనే చాలా డిఫరెంట్, బోల్డ్ క్యారెక్టర్‌ను ప్లే చేశారు. రీసెంట్‌గా విడుదలైన ఈమె లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఈ నేపథ్యంలో తనను ఇంత అందంగా, హాట్‌గా చూపించిన తన కాస్ట్యూమ్ డిజైనర్స్, మేకప్ టీమ్, మరియు డైరెక్టర్‌కు థాంక్స్ చెబుతూ కృతి సనన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.

**'అల్లీ' లుక్‌కు సూపర్ రెస్పాన్స్:**

షాహిద్ కపూర్, రష్మిక మందన్నలతో కలిసి కృతి సనన్ నటించిన 'కాక్ టెయిల్ 2' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. హోమి అడజానియా డైరెక్ట్ చేసిన ఈ సినిమాలో కృతి సనన్ సరికొత్త మోడ్రన్ లుక్‌లో కనిపిస్తున్నారు. తన 'అల్లీ' క్యారెక్టర్ లుక్స్‌పై ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూసి కృతి ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ క్రెడిట్ అంతా తన వెనుక ఉన్న టీమ్‌దే అంటూ ఇన్‌స్టాలో ఒక స్పెషల్ నోట్ రాసుకొచ్చారు.

**హాట్ అండ్ బ్యూటిఫుల్ కాంబినేషన్:**

"అల్లీ క్యారెక్టర్ నాకు ఒక విషయం నేర్పింది.. హాట్‌గా ఉండటం, బ్యూటిఫుల్‌గా ఉండటం వేర్వేరు కాదు, రెండు కలిస్తేనే అల్లీ" అంటూ కృతి పేర్కొన్నారు. తను కెరీర్‌లో చేసిన క్యారెక్టర్స్‌లో అల్లీ చాలా ఫ్రీ-స్పిరిటెడ్, ఎవరికీ జడ్జ్ చేయని ఒక క్రేజీ క్యారెక్టర్ అని చెప్పారు. ఆ క్యారెక్టర్‌కు తగ్గట్టే తన ఫ్యాషన్ కూడా ఎంతో కేర్ ఫ్రీగా, బ్యూటిఫుల్ ఛాటిక్‌గా ఉంటుందని కృతి వివరించారు.

**స్టైలిష్ట్ అనైతాకు స్పెషల్ థాంక్స్:**

ప్రముఖ స్టైలిస్ట్ అనైతా ష్రాఫ్ అదజానియాకు కృతి సనన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేవలం బట్టలు డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, క్యారెక్టర్ పర్సనాలిటీకి తగ్గట్టుగా లుక్స్ ప్లాన్ చేయడంలో అనైతా గ్రేట్ అని పొగిడారు. ఇక ప్రేక్షకులకు తనలో ఒక సరికొత్త యాంగిల్‌ను చూపించినందుకు థాంక్స్ చెప్పారు. అలాగే అసోసియేట్ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ హార్డ్ వర్క్‌ను కూడా మెచ్చుకున్నారు.

**బీచ్ హెయిర్, సన్‌కిస్డ్ లుక్ అదిరింది:**


ఈ సినిమాలో కృతి సనన్ హెయిర్ స్టైల్, మేకప్ కూడా చాలా కొత్తగా ఉన్నాయి. ఆసిఫ్ అహ్మద్, అడ్రియన్ జాకబ్స్ తనతో ఎన్నో సినిమాలు చేసినా, ఈసారి తనను సరికొత్తగా ప్రెజెంట్ చేశారని కృతి చెప్పారు. ముఖ్యంగా 'అల్లీ' బీచ్ హెయిర్ స్టైల్, బ్రాంజ్డ్ సన్‌కిస్డ్ లుక్ ఇప్పుడు విపరీతంగా ట్రెండ్ అవుతోందని, దానికి సపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ అయిందని మురిసిపోయారు.

**కెప్టెన్ ఆఫ్ ద షిప్ హోమి:**

సినిమా డైరెక్టర్ హోమి అడజానియాను 'మాస్టర్ మైండ్' అని పిలుస్తూ కృతి ఎమోషనల్ అయ్యారు. అల్లీ క్యారెక్టర్‌ను ఇంత కూల్‌గా డిజైన్ చేసినందుకు, తనను నమ్మినందుకు థాంక్స్ చెప్పారు. నిజానికి హోమి పర్సనాలిటీ నుంచే తాను చాలా విషయాలు అల్లీ క్యారెక్టర్ కోసం తీసుకున్నానని సరదాగా కామెంట్ చేశారు. అలాగే ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో రియలిస్టిక్‌గా, బ్యూటిఫుల్‌గా చూపించిన డీఓపీ శాంతాను కూడా మెచ్చుకున్నారు. "ఆ లొకేషన్లలో నిలబడినప్పుడు ఎంతో గ్రేట్‌ఫుల్‌గా, బ్యూటిఫుల్‌గా, పక్కా అల్లీలా ఫీల్ అయ్యాను" అంటూ కృతి తన పోస్ట్‌ను ముగించారు. జూన్ 19న విడుదల కాబోతున్న 'కార్టెయిల్ 2'లో కృతి సనన్ నటన, గ్లామర్ ఏ రేంజ్‌లో ఉంటాయో తెలియాలంటే థియేటర్లలో చూడాల్సిందే. ఇక ఏదేమైనా ఈ



పూజా హెగ్డే స్టైలిష్ లుక్ వైరల్





గ్లామరస్ కొత్త లుక్‌లో మెరిసిపో తున్న ప్రగ్యా జైస్వాల్

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com